



# విశ్వవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



ఈ స్థలం [22 సెంట్లు]

అమ్మబడును

భూమి ప్లాట్ నిర్వహణ - అమ్మకం, అద్దె, కొనుగోలు లేదా పెట్టుబడి కోసం నివాస ప్రాంతంలో భవన నిర్మాణం మరియు గృహ ఉపవిభాగానికి అందుబాటులో ఉన్న ఖాళీ పొడి నేల భూమి ప్లాట్‌తో రియల్ ఎస్టేట్ భావన.




కె. అబెడ్నేగో(రాజు బాబు ) : 9985998066

సిహెచ్. సురేష్ : 9959996243

RAYAVARAM MANDAL, RAYAVARAM VILLAGE, EGDT : 533346



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 167 | తూర్పుగోదావరి జిల్లా | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 10 మార్చి 2026 | పేజీలు : 12 | వెల : 2/-





# వైకాపా హయాంలోని
# తప్పులను సరిదిద్దుతున్నాం

## నంద్యాల జిల్లా పర్యటనలోముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

నంద్యాల, విశ్వం వాయిస్ న్యూస్ : వైకాపా హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసినట్లు గుర్తు చేశారు. రికార్డులు తారుమారు చేయకుండా పక్కాగా పట్టా ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నామన్నారు. నంద్యాల జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. కొత్తబురుజు గ్రామసభలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాసుపుస్తకాలు ఇస్తున్నామని, భవిష్యత్‌లోనూ ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. "గత ప్రభుత్వ హయాంలో మద్యాన్ని కల్తీ చేసి వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. పేదవాడి ఆరోగ్యం కంటే వాళ్లకు డబ్బులే ముఖ్యమా? తిరుమల ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారు. తిరుమల పవిత్రతను దెబ్బతీయాలని మిగతా .. 2లో..

అక్కడి భారతీయుల పైనే

# మా ఆందోళనంతా

## రాజ్యసభలో జైశంకర్



విశ్వం వాయిస్ న్యూస్ : పశ్చిమాసియా ఘర్షణల వేళ.. సోమవారం విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు. అక్కడి పరిణామాలు అందరికీ ఆందోళన కలిగిస్తున్నాయని, వాటిపై ఎప్పటికప్పుడు ప్రధాని మోదీ సమీక్ష జరుపుతున్నారని వెల్లడించారు. అలాంటి పరిస్థితులకు చర్చలు, దౌత్యపరమైన చర్యలే పరిష్కారమని పిలుపునిచ్చారు. "ఈ సంక్షోభ సమయంలో సంయమనం పాటించి, దౌత్య మార్గాల ద్వారా మిగతా .. 2లో..

రాష్ట్రపతిని టీఎంసీ

# అవమానించింది

## ఆ పార్టీని బెంగాల్ ప్రజలు క్షమించరు
## మమతా బెనర్జీ ప్రభుత్వంపై ప్రధాని ధ్వజం



దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ అవమానించిదంటూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మహిళా గిరిజన నేతను అవమానించిన టీఎంసీని బెంగాల్ ప్రజలు క్షమించరని పేర్కొన్నారు. "ఈ రోజు దేశం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకొంటోంది. రాష్ట్రపతి ముర్మును తృణమూల్ ప్రభుత్వం అవమానించింది. ఇది తీవ్ర ఆందోళనకు గురిచేసే ఘటన" అని పేర్కొన్నారు. ఆదివారం ఆయన దిల్లీలో రూ.33,500 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. "సంతాల్ గిరిజన సంప్రదాయాలను గౌరవించటానికి బెంగాల్‌లో ముర్ము పర్యటించారు. పర్యటనను టీఎంసీ బహిష్కరించి ఒక మహిళనే కాదు, గిరిజనులనూ అవమానించింది. దీన్ని బెంగాల్ వాసులే కాదు.. దేశ ప్రజలు, ముఖ్యంగా గిరిజనులు ఎప్పటికీ క్షమించరు" అంటూ విమర్శించారు.

**'ప్రొటోకాల్ ఉల్లంఘనపై వివరణ ఇవ్వండి'**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనలో ప్రొటోకాల్ ఉల్లంఘనకు సంబంధించి పూర్తి వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం మిగతా .. 2లో..

సునీల్ నాయక్ ఈ నెల 12 వరకు

# విచారణకు హాజరు కావాల్సిందే

## హైకోర్టు ఆదేశం



విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ : ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఐపీఎస్ అధికారి ఎం.సునీల్‌నాయక్ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ అర్హతపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ నెల 12 వరకు సునీల్ నాయక్ విచార ణకు హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు సునీల్ నాయక్ విచారణ ఇవాళ్టితో ముగియ నుంది. అయితే, దర్యాప్తు అధికారి విజ్ఞప్తి మేరకు విచారణను హైకోర్టు పొడిగించింది. మరోవైపు సునీల్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను కూడా 12కి వాయిదా వేసింది.

# రాష్ట్రం కల్తీపాలనలో ఉంది

## పాలు, నెయ్యి, మద్యం, మాంసం అంతా కల్తీయే - ఇదీ ఏపీ పరిస్థితి
## కల్తీపాల బాధితులను చంద్రబాబు, జగన్ ఎందుకు పరామర్శించలేదు?
### నాటి జగన్ నేటి చంద్రబాబు ప్రభుత్వాలు బాధ్యతలేని ప్రభుత్వాలు : పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల విమర్శలు




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ హయాంలో కల్తీ పాలన జరుగుతోందని, నెయ్యి పాలు, మద్యంలో కల్తీ జరుగుతున్న చర్యలు లేవని పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల విమర్శించారు. మహాత్మాగాంధి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో బాగంగా రాజమండ్రి విచ్చేసిన షర్మిలా సోమవారం కల్తీపాల బాధితులను పరామర్శించారు.కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇసుపత్రి వెలుపల వై.ఎస్.షర్మిలా మీడియాతో మాట్లాడుతూ పాల కల్తీ వల్ల 11 మంది చనిపోయినట్లు తెలిసి వాళ్లను పరామర్శించడానికి వచ్చానని,ఇది దుర దృష్టకర సంఘటన అని వ్యాఖ్యానించారు. 11 సంవత్సరాలుగా లైసెన్స్ లేని విక్రయదారుడు పాలు విక్రయిస్తున్నాడంటే ఇది చిన్న విషయం కాదని, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేస్తు న్నాయని ప్రశ్నించారు. ఇథోలినే గ్లైకాల్ వలన పాలలో కల్తీ జరిగిందని, ఇప్పటికే 11 మంది చనిపోగా 5 గురు పరిస్థితి అత్యంత విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాల వల్ల ఇదంతా జరిగిందంటే ఆశ్చర్యంగా ఉందన్నారు. పాలు మిగతా .. 2లో..

పెదవడ్లపూడిలో హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని

# ప్రారంభించిన మంత్రి లోకేష్


## రూ.14.88 కోట్ల వ్యయంతో ప్రాజెక్ట్ పూర్తి



మంగళగిరి, విశ్వం వాయిస్ న్యూస్ : మంగళగిరి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ముందుగా పెదవడ్లపూడి గ్రామానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. అనంతరం రూ.14.88 కోట్ల వ్యయంతో నిర్మించిన హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని రిబ్బన్ కట్ చేసి మంత్రి ప్రారంభించారు. స్విచ్ ఆన్ చేసి పంపుల ద్వారా నీటి పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దాదాపు 250 క్యూసెక్కుల నీటి విడుదల పరిమాణం కలిగిన ఈ పథకం ద్వారా మంగళగిరి, తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లోని 25,344 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. నీటిని ఎత్తిపోసేందుకు నాలుగు పంపులను అమర్చారు. ఎన్నికల సమయంలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మిగతా .. 2లో..

ఏపీ మద్యం కుంభకోణం కేసు..

# ఈడీ దర్యాప్తు షురూ




విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ : ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, వెంకటేశ్ నాయుడు, చాణక్య సోమవారం ఈడీ విచారణకు హాజరయ్యారు. సుమారు 2 గంటల పాటు జరిగిన విచారణ తర్వాత కృష్ణమోహన్‌రెడ్డి వెళ్లిపోగా.. ఇతర నిందితులను అధికారులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం అక్రమాలతో ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.4 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు దర్యాప్తు సంస్థ అంచనా వేసింది. అప్పట్లో మద్యం విధానాన్ని పూర్తిగా మిగతా .. 2లో..

# మహిళా ద్రోహి జగన్



- వైసీపీ హయాంలో మహిళల పట్ల ఎన్నో దాష్టీకాలు
- తల్లిని, చెల్లిని గౌరవించని వ్యక్తివి నువ్వు
- చంద్రబాబును విమర్శించే అర్హత నీకు లేదు
- జగన్ పై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం
- రాయలసీమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం చంద్రబాబు : మంత్రి సవిత

పెనుకొండ/శ్రీసత్యసాయి, విశ్వం వాయిస్ న్యూస్ : కూటమి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలతో పాటు స్థానికంగా పరిశ్రమల ఏర్పాటుతో కళ్లెదుటే బిడ్డలు ఉద్యోగాలు చేసుకుంటుంటే ఆ తల్లుల్లో ఆనందం వ్యక్తమవుతోంది... మహిళలను సీఎం చంద్రబాబు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారు. అయిదేళ్లలో జగన్ బస్సు ఛార్జీలు పెంచితే, మేం ఫ్రీ బస్ సౌకర్యం కల్పించి మహిళలకు అండగా నిలిచాం... సీఎం చంద్రబాబు మహిళా మిగతా .. 2లో..

వీరభద్రపురం పరిసరాల్లో

# పులి సంచారం

పోలవరం, విశ్వం వాయిస్ న్యూస్ : పోలవరం జిల్లాలోని అడ్డతీగల మండలం వీరభద్రపురం పరిసరాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. జాతీయ రహదారి పరిసరాల్లోని వీరభద్రపురం, కొనలోవ, గొండోలు, గవరయ్యపేట, కొట్టంపాలెం పరిసర గ్రామాల్లో పులి జాడలను గుర్తించారు. హైవే దాటుకొని అవతలి వైపు ఉన్న అడవిలోకి ప్రవేశిస్తే అటు రాజవొమ్మంగి అటవీ ప్రాంతంలోకి వెళ్లే అవకాశం ఉంది. పులి జాడ కోసం పెద్ద సంఖ్యలో అటవీ శాఖ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.

# అమెరికాపై కనకవర్షం..


## వెనెజువెలా నుంచి రూ.923 కోట్ల విలువైన బంగారం



విశ్వం వాయిస్ న్యూస్ : అమెరికాపై కనకవర్షం కురుస్తోంది. వెనెజువెలా నుంచి 100 మిలియన్ డాలర్ల (రూ.923 కోట్లు) విలువైన బంగారం యూఎస్‌కు వచ్చింది. ఈ విషయాన్ని అగ్రరాజ్య హోం మంత్రి డగ్ బర్గమ్ ధ్రువీకరించారు. "శుక్రవారం ఆ బంగారం వచ్చింది. ఇంకా ఆ దేశంలో 500 బిలియన్ డాలర్ల విలువైన బంగారం వనరులు ఉన్నాయి" అని వెల్లడించారు. వెనెజువెలా ప్రభుత్వ ఆధ్వర్యంలోని బంగారం మైనింగ్ కంపెనీ మినర్వెన్‌తో లావాదేవీలకు అనుమతిస్తూ అమెరికా ఇప్పటికే లైసెన్స్ జారీ చేసింది. ఆ సంస్థతో కలిసి తవ్వకాలు చేపట్టింది. ఇటీవల వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్‌తో బర్గమ్ మిగతా .. 2లో..

ఇరాన్ క్షిపణి దాడి..

# భారతీయుడికి గాయాలు



జెరూసలెం, విశ్వం వాయిస్ న్యూస్ : ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ పరస్పర దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఈ ఘర్షణల కారణంగా ఇజ్రాయెల్‌లో ఓ భారత పౌరుడు గాయపడినట్లు అధికారులు సోమవారం వెల్లడించారు. ఇరాన్ క్షిపణి నుంచి వచ్చిన శకలాలు మెడకు తగలడంతో ఆ వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. ఆదివారం ఈ ఘటన జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. గాయపడిన వ్యక్తిని టెల్ అవీవ్ ఆసుపత్రికి తరలించామని, అక్కడ శస్త్రచికిత్స జరిగినట్లు తెలిపారు. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి మిగతా .. 2లో..

భారత పౌరుల తరలింపు

# ప్రక్రియ కొనసాగుతోంది : కేంద్రం



దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ : పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి రప్పించే ప్రక్రియ కొనసాగుతోందని పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. పలు చోట్ల నుంచి 50 విమానాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. గత 2 రోజుల్లో 100 సర్వీసుల్లో ప్రయాణికులను తరలించినట్లు వెల్లడించింది. దుబాయ్, అబుదాబి, రస్ అల్ ఖైమా, ఫుజైరా, మస్కట్, జెడ్డాల నుంచి విమానాలు సురక్షితంగా నడిచాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయా విమానాశ్రయాల్లో పరిస్థితులు, మిగతా .. 2లో..

ఆ వెబ్‌సైట్ ఫేక్..

# నకిలీ లింక్‌లతో జాగ్రత్త

## కేంద్రం హెచ్చరిక




విశ్వం వాయిస్ న్యూస్ : నకిలీ వెబ్‌సైట్‌ల విషయంలో కేంద్రం కీలక హెచ్చరికలు జారీ చేసింది. అమాయకులను మోసం చేసి డబ్బులు కాజేసేందుకు సైబర్ కేటుగాళ్లు చేసే ప్రయత్నాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. సమగ్ర శిక్షా అభియాన్ అధికారిక వెబ్‌సైట్‌ను పోలి ఉండేలా మోసగాళ్లు http://sarvashikshaabhiyan.com అనే వెబ్‌సైట్ రూపొందించారని, దీని ద్వారా ఉద్యోగావకాశాలు మిగతా .. 2లో..

ఇక మీ అవసరం లేదు..

# స్టార్మర్‌పై విరుచుకుపడ్డ ట్రంప్



వాషింగ్టన్, విశ్వం వాయిస్ న్యూస్ : పశ్చిమాసియాకు విమాన వాహక నౌకలను పంపించే విషయమై బ్రిటన్ తటపటాయిస్తుండటంతో ఆ దేశ ప్రధాని కీర్ స్టార్మర్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. బ్రిటిష్ విమాన వాహక నౌకలు అమెరికాకు ఇక అక్కర్లేదని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. "బ్రిటన్ ఒకప్పుడు అమెరికాకు గొప్ప మిత్రదేశం. బహుశా.. అన్ని దేశాలంటే కూడా. ఇప్పుడు పశ్చిమాసియాకు రెండు యుద్ధవిమానాలను పంపించేందుకు కూడా వారు తీవ్రంగా ఆలోచిస్తున్నారు. అయినా పర్లేదు. మాకు వాటితో మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# తప్పులను సరిదిద్దుతున్నాం

చూశారు. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించను. ఇతర మతాల సంప్రదాయాలను కాపాడతాం. కుట్రపూరితంగా మత విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తే ఊరుకునేది లేదు. ప్రజల జీవితాలు, ఆరోగ్యంతో ఆడుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో అంతా కల్తీ.. కుంభకోణాలే. ముఠాలు వద్దు.. గ్రామాల ప్రశాంతతే ముద్దు అని అందర్నీ కలిపా. రౌడీయిజం, ముఠా కక్షలు లేకుండా చేశాం. రాయలసీమను రతనాల సీమగా మారుస్తా. ఉద్యానవనంగా చేసి చూపిస్తాం. ఇక్కడి ఉత్పత్తులకు ప్రపంచస్థాయిలో మార్కెట్ కల్పిస్తాం" అని చంద్రబాబు అన్నారు.

# అక్కడి భారతీయుల పైనే మా ందోళనంతా

సమస్యను పరిష్కరించుకోవాలని మన ప్రభుత్వం ఫిబ్రవరి 20న ప్రకటన విడుదల చేసింది. పశ్చిమాసియాలో పరిణామాలు మనందరికీ ఆందోళన కలిగిస్తున్నాయి. వాటిపై ఎప్పటికప్పుడు మోదీ సమీక్ష జరుపుతున్నారు. ఇరాన్ నాయకులు సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఆ ప్రాంతంలోని ఘర్షణలు మన దేశ వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలపైన గణనీయమైన ప్రభావం చూపుతాయి. మన ఇంధన భద్రతకు ఈ ప్రాంతం ఎంతో కీలకం. అక్కడినుంచే మన అవసరాలకు కావాల్సిన చమురు, గ్యాస్ వస్తోంది. అలాగే లక్షలాదిమంది భారతీయులు గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్నారు. వారి గురించే మా ఆందోళన. అలాగే అక్కడ చిక్కుకొన్నవారిని తిరిగి తీసుకురావడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత వినియోగదారుల ప్రయోజనాలకే ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుంది. అందుకే అవసరమైనచోట మన ఇంధన సంస్థల ప్రయత్నాలకు దౌత్యమార్గాల ద్వారా మద్దతు ఇచ్చాం" అని జైశంకర్ (రా.జీుఅంష్ణుఅఝితీ) వెల్లడించారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ ఘర్షణలతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. కువైట్, యూఏఈ, సౌదీ అరేబియా వంటి దేశాలపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు ప్రయోగిస్తోంది. అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాల సమీపంలో పేలుళ్లు సంభవిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దాంతో భారీ సంఖ్యలో ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుపోయారు. ఇప్పటికే వారిని తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం ప్రత్యేక విమానాలను నడుపుతోంది.

**ఇరాన్ నౌకకు ఆశ్రయం ఇవ్వడంపై జై శంకర్..**

శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌక 'ఐరిస్-దేనా'ను అమెరికా ముంచేసిన సంగతి తెలిసిందే. ఇటీవల విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూకు వచ్చిన మరో నౌక ఐరిస్ లావన్‌కు తిరుగు ప్రయాణంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దాంతో ఆ నౌకను కొచ్చి ఓడరేవులో నిలిపేందుకు అంగీకరించాలని ఇరాన్ (×తీుఅ) కోరగా.. భారత ప్రభుత్వం అందుకు అనుమతి ఇచ్చింది. దీనిపై జైశంకర్ స్పందించారు. "ఈ క్లిష్ట సమయంలో ఆ దేశంతో సంప్రదింపులు జరపడం కష్టంగా ఉంది. ఐరిస్ లావన్ యుద్ధనౌకకు భారత ప్రభుత్వం ఆశ్రయం ఇవ్వడంపై ఇరాన్ విదేశాంగ శాఖ కృతజ్ఞతలు తెలియజేసింది" అని మంత్రి వెల్లడించారు.

# ఈడీ దర్యాప్తు షురూ

మార్చివేయడం, ముడుపులు ఇచ్చిన వారికే మద్యం తయారీ అవకాశం కల్పించడంపై ఈడీ ప్రశ్నించినట్లు తెలిసింది. ఆ ముడుపుల సొమ్ములు షెల్ కంపెనీల్లోకి మళ్లించి.. అక్కడి నుంచి నిందితుల ఖాతాల్లోకి వచ్చేటట్లు కుట్రపూరితంగా వ్యవహరించారన్న సమాచారంపైనా ఆరా తీసింది. అప్పటిదాకా ఉన్న పాపులర్ బ్రాండ్లను పక్కనపెట్టి.. కొత్త బ్రాండ్లను తీసుకురావడానికి గల కారణం ఏంటన్న దానిపై నిందితుల నుంచి ఈడీ సమాచారం రాబట్టే ప్రయత్నం చేసింది. బ్యాంక్ స్టేట్‌మెంట్‌లు, పాన్ కార్డులు, కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలతో తదుపరి విచారణకు రావాలని ఈడీ నిర్దేశించింది. ఇక మద్యం కుంభకోణంలో కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి, చాణక్యకు చెందిన రూ.441.61 కోట్లకు పైగా ఆస్తుల్ని ఈడీ ఇప్పటికే అటాచ్ చేసింది.

# భారతీయుడికి గాయాలు

నిలకడగానే ఉన్నట్లు వెల్లడించారు. అయితే, బాధితుడి పేరు, ఇతర వివరాలేవీ తెలియరాలేదు. టెల్ అవీవ్‌లోని భారత ఎంబసీ అధికారులు ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్ష జరుపుతున్నామని ఎంబసీ అధికారులు తెలిపారు. మరోవైపు, ప్రస్తుత ఉద్రిక్తతల దృష్ట్యా ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయులతో నిరంతరం టచ్‌లో ఉన్నామని, అవసరమైన సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

# అవమానించింది

ఆదేశించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి కేంద్ర హోంశాఖ కార్యదర్శి లేఖ రాశారు. అందులో ప్రొటోకాల్, వేదిక, మార్గ ఏర్పాట్లకు సంబంధించి 'బ్లూ బుక్' నిబంధనలను ఎందుకు ఉల్లంఘించారని ప్రశ్నించారు. ఈ బ్లూ బుక్‌లో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, వారి కుటుంబ సభ్యుల భద్రతకు సంబంధించి నిబంధనలు ఉంటాయి. రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి, పోలీస్ డైరెక్టర్ జనరల్ ఎందుకు హాజరు కాలేదని లేఖలో కేంద్రం ప్రశ్నించినట్లు తెలుస్తోంది. రాష్ట్రపతి కోసం ఏర్పాటు చేసిన వాష్ రూమ్‌లో నీళ్లు లేకపోవడం.. కాన్వాయ్ వెళ్లే దారిలో చెత్త పేరుకుపోవడంపైనా వివరణ కోరింది.

**మేం కాదు మోదీయే అవమానించారు**

రాష్ట్రపతి పాల్గొన్న కార్యక్రమంలో ప్రొటోకాల్ ఉల్లంఘన జరగలేదని పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. కార్యక్రమం సరిగా నిర్వహించలేదంటే.. ఆ బాధ్యత ప్రైవేట్ నిర్వాహకులపై, వేదికను ఏర్పాటు చేసిన ఎయిర్‌పోర్ట్ అథారిటీపై ఉంటుందని అన్నారు. రాష్ట్రపతి కార్యక్రమం గురించి రాష్ట్రానికి ఎలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు. 2024 మార్చిలో మోదీయే రాష్ట్రపతి ముర్మును అవమానించారని అన్నారు. మోదీ, భాజపా సీనియర్ నేత ఎల్.కె.ఆడ్వాణీ కుర్చీల్లో కూర్చొని ఉండగా పక్కన రాష్ట్రపతి నిలబడిన ఓ ఫొటోను మమతా బెనర్జీ చూపించారు. ప్రధానమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రారంభించిన మంత్రి లోకేష్

హామీ మేరకు నిధులు విడుదల చేసి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను పూర్తిచేయించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీ దేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి రూరల్ టీడీపీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షుడు పడవల మహేష్, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎంటీఎంసీ కమిషనర్ షేక్ అలీమ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

**రేవేంద్రపాడులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరణ**

మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం రేవేంద్రపాడులో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ముందుగా రేవేంద్రపాడు గ్రామానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజానీకం ఘనస్వాగతం పలికారు. అనంతరం భారీ ర్యాలీ మధ్య ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాసరనేని జశ్వంత్, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీ అనిత తదితరులు పాల్గొన్నారు.

**పెనుమూలిలో గ్రంథాలయ భవనం ప్రారంభం**

మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం పెనుమూలిలో పునర్ నిర్మించిన గ్రామీణ గ్రంథాలయ భవనాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. రూ.22 లక్షల నిధులు వెచ్చించి లైబ్రరీ నూతన భవనాన్ని నిర్మించడం జరిగింది. ముందుగా పెనుమూలి చేరుకున్న మంత్రి లోకేష్ కు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం లైబ్రరీ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. లైబ్రరీని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీ దేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేసమనేని శ్రీ అనిత, పెనుమూలి గ్రామ టీడీపీ అధ్యక్షుడు షేక్ ఖాశీం, గ్రామ సర్పంచ్ కొరిటాల పద్మావతి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గిరాలలో అన్న క్యాంటీన్ ప్రారంభం**

మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాలలో అన్న క్యాంటీన్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. రూ.61 లక్షల నిధులు వెచ్చించి అన్న క్యాంటీన్ నూతన భవనాన్ని నిర్మించడం జరిగింది. ముందుగా దుగ్గిరాల చేరుకున్న మంత్రి లోకేష్ కు టీడీపీ నాయకులు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి అన్న క్యాంటీన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అక్షయపాత్ర సిబ్బందితో కలిసి మంత్రి లోకేష్ సామాన్య ప్రజానీకానికి భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీ దేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేసమనేని శ్రీ అనిత తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గిరాలలో రామాలయం సందర్శన**

మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాలలో అన్న క్యాంటీన్ ను ప్రారంభించిన అనంతరం స్థానికంగా యాదవపాలెంలో ఉన్న శ్రీ కోదండ రామచంద్రస్వామి మందిరాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీ దేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీ అనిత తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ద్రోహి జగన్

పక్షపాతి... ఆయనను విమర్శించే అర్హతే నీకు లేదు... నువ్వు మహిళా ద్రోహి' అని జగన్ పై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అని విరుచుకుపడ్డారు. సొంత తల్లిని, చెల్లిని గౌరవించని వ్యక్తి రాష్ట్రంలో ఇతర మహిళలను ఉద్ధరిస్తారని ఎవరూ భావించడలేదని జగన్ నుద్దేశించి విమర్శించారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా సాధికారత గురించి ఆలోచించింది మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీర అంబేద్కర్, అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబేనని అన్నారు. మహిళలను అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉంచాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. దీపం పథకం ద్వారా ఏడాదికి ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటి నుంచి మహిళను పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో, ఎంఎస్ఎంఈ పార్కుల్లో అవకాశమిస్తున్నారని అన్నారు.

**తల్లిని, చెల్లిని గౌరవించని జగన్...**

సీఎం చంద్రబాబునుద్దేశించి జగన్ విమర్శించడంపై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. దేవాలయం లాంటి శాసనసభలో తల్లిలాంటి భువనేశ్వరిని జగన్, ఆయన బ్యాచ్ అవమానించిందన్నారు. సొంత చెల్లికి, తల్లికి కూడా న్యాయం చేయలేని వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. బాబాయ్ కూతురైన మరో చెల్లి న్యాయం చేయాలని అడిగినా పట్టించుకోకుండా కోర్టులు చుట్టూ తిప్పుతున్న ప్రబుద్ధుడు అని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాడేపల్లి, పులివెందులలో మహిళలపై జరిగిన అత్యాచారాలను, దారుణాలను ప్రజలంతా చూశారన్నారు. రాజధాని అమరావతి ప్రాంత మహిళల పట్ల జగన్ ఏవిధంగా ప్రవర్తించాడో ఎవరూ మరిచిపోలేదన్నారు. ప్రశ్నించిన మహిళలపై కేసులు పెట్టి వేధించిన చరిత్ర ఆయనదన్నారు. ఆయన హయాంలో జరిగిన విధ్వంసం, ఘోరాలపై ఆనాడే గవర్నర్ కు ఒక పుస్తక రూపంలో అందజేశామని గుర్తు చేశారు. అయిదేళ్లలో బస్సు ఛార్జీలు పెంచి ప్రజలపై జగన్ భారం పెంచితే, తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి వెన్నుదున్నుగా నిలిచిందన్నారు. జగన్ మహిళా ద్రోహి అని మంత్రి సవిత విరుచుకుపడ్డారు.

**రాయలసీమను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదే**

అయిదేళ్ల పాలనలో దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా జగన్, ఆయన బ్యాచ్ కాలం గడిపిందని మంత్రి సవిత మండిపడ్డారు. రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడే హక్కు జగన్ కు లేదని స్పష్టంచేశారు. అయిదేళ్లలో రాయలసీమలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కట్టారా... చెరువులను నీటితో నింపారా..? అని ప్రశ్నించారు. రాయలసీమను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్, పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేస్తున్నారన్నారు. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తుండడంతో ఉపాధి కోసం వలసలు పోకుండా, తమ కళ్లెదుటే బిడ్డలు ఉద్యోగాలు చేసుకోవడ చూసి, రాయలసీమ ప్రాంత తల్లులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని, డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వైసీపీని ప్రజలెప్పుడో డైవర్షన్ చేశారని, వారి మాటలను ఎవరూ పట్టించుకోవడం లేదని మంత్రి సవిత తెలిపారు.

# అమెరికాపై కనకవర్షం..

భేటీ అయ్యారు. అలాగే అమెరికా మైనింగ్, మినరల్ కంపెనీలతోనూ చర్చలు జరిపారు. ఈ పరిణామాల తర్వాతే మంత్రి స్పందన వచ్చింది. ఖనిజ సంపన్న ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ఉన్న సంస్థలకు భద్రత కల్పిస్తామని డెల్సీ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో గెరిల్లా గ్రూపులు, ఇతర గ్రూపులు చురుగ్గా ఉంటాయి. ఇక, తాజా లైసెన్స్ కింద ఉత్తరకొరియా, రష్యా, ఇరాన్, క్యూబాకు చెందిన వ్యక్తులు, సంస్థలతో మినర్స్ ఒప్పందాలు చేసుకోవడంపై నిషేధం ఉంది. వెనెజువెలాలో సమృద్ధిగా ఉన్న కీలక ఖనిజాలపై చైనా ఆధిపత్యాన్ని ఎదుర్కొనేలా ట్రంప్ యంత్రాంగం ఈ చర్యలు తీసుకుంటోంది. డ్రగ్స్ అక్రమ రవాణా పేరు చెప్పి ఆ దేశ నాయకుడు నికొలస్ మదురోను అమెరికా బంధించి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. దీనివెనక ప్రధాన ఉద్దేశం చైనాను తరిమేయడమే లాటిన్ అమెరికా దేశాల్లో డ్రాగన్ ప్రాబల్యం క్రమంగా పెరుగుతూ వస్తోంది. అది అగ్రరాజ్యాన్ని కలవరపాటుకు గురిచేస్తోంది. దాంతో ఆయా దేశాల్లో వనరులను నియంత్రణలోకి తెచ్చుకునేందుకు తన అనుకూల ప్రభుత్వాలను ఏర్పాటుచేసుకునే పనిలో ఉంది.

# ప్రక్రియ కొనసాగుతోంది : కేంద్రం

సాధ్యాసాధ్యాలకు అనుగుణంగా విమానాలు నడుస్తున్నట్లు పేర్కొంది. టికెట్ ధరలు సహేతుకంగా ఉండేలా విమాన ఛార్జీలను కూడా నిశితంగా పరిశీలిస్తున్నట్లు పౌర విమానయాన శాఖ వెల్లడించింది.

# నకిలీ లింక్‌లతో జాగ్రత్త

కల్పిస్తామనే సాకుతో డబ్బులు డిమాండ్ చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా వెల్లడించింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. ఈ నకిలీ వెబ్‌సైట్‌తో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెబుతూ సమగ్రశిక్షా అభియాన్ అధికారిక వెబ్‌సైట్ https://samagra.education.gov.in/ లింక్‌ని పోస్టు చేసింది. ఏవైనా ఉద్యోగ నోటిఫికేషన్‌లు, నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లలోనే చెక్ చేసుకోవాలని కోరింది. దేనికైనా దరఖాస్తు చేసే ముందు, లేదా వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేసే ముందు సంబంధిత వెబ్‌సైట్‌లను జాగ్రత్తగా చెక్ చేయాలని సూచించింది. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మాయగాళ్ల వలకు చిక్కొద్దని కోరింది.

# స్టార్మర్‌పై విరుచుకుపడ్డ ట్రంప్

ఇక అవసరంలేదు. కానీ.. మేం దీనిని గుర్తుంచుకుంటాం. యుద్ధం గెలిచిన తర్వాత మాతో చేతులు కలిపేవారు మాకు అక్కర్లేదు" అంటూ ట్రంప్ రాసుకొచ్చారు. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై అమెరికా చేస్తున్న యుద్ధంలో తమ బలగాలు ప్రత్యక్షంగా పాల్గొనబోవని ఇటీవల బ్రిటన్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఆత్మరక్షణ కోసం తమ సైనిక స్థావరాలను ఉపయోగించుకునేందుకు అమెరికా, ఇజ్రాయెల్‌లను అనుమతిస్తున్నట్లు బ్రిటన్ ప్రధాని స్టార్మర్ తెలిపారు. దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రంప్.. బ్రిటన్ చర్యలతో తాను సంతోషంగా లేనని వ్యాఖ్యానించారు.

# రాష్టం కల్తీపాలనలో ఉంది

కొనడమే వారి తప్పా అని అన్నారు. కల్తీపాలు సరఫరా చేస్తుంటే నాటి జగన్, నేటి చంద్రబాబు ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయని వైఎస్ షర్మిలా నిలదీశారు.రాష్ట్రంలో ఎక్కడ చూసినా గుడ్లు, చికెన్, పాలు సైతం కల్తీ జరుగుతుంటే భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆమె ధ్వజమెత్తారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిద్రపోతున్నారని మండిపడ్డారు. ఇక్కడ ఒక్కరే ఫుడ్ ఇన్స్పెక్టర్ ఉన్నారని,ప్రజల ఆరోగ్యం అంటే అంతా చులకనా అని పాలకులను నిలదీశారు. ప్రజారోగ్యంపై ప్రభుత్వాలకు అసలు శ్రద్ధ ఉందా అని అనుమానం వ్యక్తం చేశారు. ఏఐ గురించి చెబుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ వహించటం లేదని, ముగ్గురేసి పిల్లల్ని కనండి అనిపిలుపునిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆరోగ్యం కోసం తాగే పాలకు సైతం భరోసా ఇవ్వకపోతే ఇలాంటి ప్రభుత్వాలు ఉంటే ఎంత లేకపోతే ఎంతా అని ఆమె తీసిపారేశారు.ఈ సంఘటన జరిగింది కాబట్టి మూడు రోజులు టెస్టులు, దాడులు అని ప్రభుత్వం హడావిడి చేసిందని,పౌర సరఫరాల శాఖ మంత్రి వచ్చారా లేదే, బాధ్యతారాహిత్యంగా ప్రభుత్వాలు ప్రవర్తిస్తున్నాయని ఆమె విమర్శించారు.11 మంది చనిపోయారు మిగతా వారు ప్రాణాలు కోసం కొట్టిమిట్టా డుతున్నారు..ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని ఆమె అన్నారు.ప్రభుత్వం బాధ్యత లేకుండా ఉందని ఆమె విమర్శించారు. రాష్ట్రంలో ఫుడ్ సేఫ్టీ ఉందా చచ్చిందా అని అనుమానం వ్యక్తం చేశారు. చంద్రబాబు ఏఐపై పెడుతున్న శ్రద్ధ నిఘా వ్యవస్థపై పెట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు. దీనికి చంద్రబాబుదే పూర్తి బాధ్యత అన్నారు.ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వాలకు బాధ్యత లేదని మండిపడ్డారు. జగన్ కు యాత్రలు చేయడంపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేదని అందుకే ఆయన రాలేదని వైఎస్ షర్మిలా విమర్శించారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు, జిల్లా నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బిజెపి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రజా ఫిర్యాదులలో ఎక్కువ శాతం త్రాగునీటి సమస్య త్రాగునీటి కలుషితం వంటి అంశాలపై ఉంటున్నాయని,వీటిపై అధికారులు వెంటనే దృష్టి సారించి సత్వర పరిష్కారంతో ప్రజల ఇబ్బందులను దూరం చేయాలని బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర కోరారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కొంతమూరులో జనతా వారిది జట్టుతో క్షేత్రస్థాయి పర్యటన చేసినప్పుడు పెద్ద ఎత్తున కుటుంబాలకు త్రాగునీటి సమస్య ఉందని దానిని వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా బాధితులతో కలిసి అధికారులకు దృష్టికి తీసుకొచ్చామని వీలైనంత త్వరగా వాటి పరిష్కార మార్గాన్ని కనుగొని ప్రజలకు ఎన్నో ఏళ్లగా కలుగుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారాన్ని చూపిస్తామని అన్నారు. కేవలం కొన్ని ప్రాంతాల్లోనే కాకుండా అనేక ప్రాంతాలలో త్రాగునీటికి మంచినీటి వాడకంపై ఉన్న అనేక సమస్యలు పైప్ లైన్లు లీకేజీ వాటి నిర్వహణ పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా చేసే ట్యాంకులు వద్ద నిర్వహణ వీటన్నిటిపై అధికారులు దృష్టి పెట్టాలని రాబోయే కాలం వేసవికాలం కావున అధికారులు ముందుగానే మేల్కొని వాటిని సత్వరం పరిష్కరించడం ద్వారా ప్రజలను ఇబ్బందులకు గురికాకుండా చూడాలని కోరారు. కొవ్వూరు పట్టణంలో ఇటీవల ఏడవ తేదీన మంచినీరు సరఫరాలో కలిగిన అంతరాయం, అదేవిధంగా రాజమండ్రి పట్టణ ప్రాంతంలో కొన్నిచోట్ల పైప్ లైన్లు లీకేజీ వంటి సమస్యలపై జనతా వారిది కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనతా వారిది కన్వీనర్ ఎం ఎస్ ఆర్ కె రాజు, కో కన్వీనర్లు యానాపు ఏసు .బండి సత్యప్రసాద్, స్వామి సూర్య కిరణ్ .క్షత్రియ సుబ్రమణ్య సింగ్., మీనాక్షి, ఆకుల శ్రీధర్. నాగల శివకుమార్ పవన్. సిద్ధిని వెంకట్ .దుర్గారావు పడాలా హాథిరామ్ గణేష్. తదితరులు పాల్గొన్నారు.

వై.యస్ షర్మిలారెడ్డిని శాలువాతో

# సత్కరించిన పట్నాల శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర సందర్భంగా ఆదివారం ఉదయం తూర్పు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర పి.సి.సి అధ్యక్షురాలు వై.యస్ షర్మిలారెడ్డికి ఘన స్వాగతం పలికిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్గనైజింగ్ పట్నాల శ్రీనివాస్ ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర గోపాలపురం మండలం దుద్దుకూరు గ్రామంలో, రాజానగరం మండలం రాజానగరంలో చాలా అధిక అధిక సంఖ్యలో ఉపాధి హామీ రైతు కూలీలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గిడుగు రుద్రరాజు, సిడబ్ల్యూసి మెంబర్ జీడి శీలం, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు బోడ వెంకట్,జ్యేష్ఠ సతీష్ బాబు ,విల్లూరి రమేష్ , అరిగేలా అరుణకుమారి డాక్టర్ వడియార్, కొవ్వూరి శ్రీనివాస్, మార్టిన్ లూథర్, ముప్పిడి శ్రీనివాస్, కాకర్ల హరిబాబు, వివిధ విభాగాల అధ్యక్షులు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు నగర మరియు మండలాధ్యక్షులు ఎస్సీ సెల్ బీసీ సెల్ మైనారిటీ కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించిన జిల్లా విజిలెన్స్ కమిటీ

**పలుచోట్ల సమయపాలన, హాజరు వ్యత్యాసాలపై ఐసిడిఎస్ సిడిపిఓకు ఫిర్యాదు**

**వివరాలు వెల్లడించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు భరత్ కుమార్**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** చిన్నారులకు ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పోషకాహార పంపిణీ విషయంలో సరైన హాజరును, పారదర్శకంగా పాటించాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ (జిల్లా పౌర సరఫరాల) కమిటీ సభ్యుడు ఖండవిల్లి భరత్ కుమార్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎ.ఉదయ భాస్కర్ ఆదేశాల మేరకు ఆయన రాయవరం మండలంలోని చెల్లూరు, పసలపూడి గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం తనిఖీలు చేశారు. చెల్లూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రం 26లో పనిచేస్తున్న వర్కర్ సమయపాలన పాటించకపోవడం, కొన్నిచోట్ల చిన్నారుల హాజరు వ్యత్యాసాలపై సిడిపిఓ పూర్ణిమ దృష్టికి తీసుకెళ్ళినట్లు భరత్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టం పటిష్ట అమలులో భాగంగా జిల్లా విజిలెన్స్ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని, కమిటీ సభ్యునిగా తన పరిధిలోనికి వచ్చే అంగన్వాడి కేంద్రాలు , ప్రభుత్వ హాస్టళ్లు , డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, రేషన్ షాపులు, గ్యాస్ కంపెనీలు, పెట్రోల్ బంకులలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఎడిటర్ వాయిస్

## లిక్కర్ రవాణా స్కాం కేసు.. వైసీపీ నేతలకు ముప్పేనా?

ఏపీ మద్యం స్కాం కేసుకు అనుబంధంగా మద్యం బాటిళ్ల రవాణాలోనూ అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేతలకు సిట్ పోలీసులు ఉచ్చుబిగిస్తున్నారని అంటున్నారు. ఈ కేసులో నిందితులుగా పేర్కొన్న మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్ ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా, విజయవాడలోని సూర్యారావుపేట పోలీసు స్టేషన్ లో పోలీసులు మరో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మద్యం బాటిళ్ల రవాణా స్కాం కేసులో తమ పేర్లు తప్పించాలని కోరుతూ కారుమూరి తండ్రి కొడుకులు లంచం ఇవ్వజూపారనే ఆరోపణలతో ఈ కేసు నమోదైంది. దీంతో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేతల విషయంలో రాజీ లేదన్న సంకేతాలను ప్రభుత్వం ఇస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు.

మద్యం బాటిళ్ల రవాణా కేసులో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కొడుకు సునీల్ తోపాటు మరికొందరు వైసీపీ నేతలు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీరంతా ప్రాంతాల వారీగా రవాణా కాంట్రాక్టులు తీసుకుని ప్రజాధనాన్ని కొల్లగొట్టారని సిట్ అభియోగాలు నమోదు చేసింది. ఈ కేసులో కారుమూరి కోడలు కీర్తి అకౌంటులో రూ.9.4 కోట్లు డిపాజిట్ అయినట్లు సిట్ ఆధారాలు సంపాదించిందని చెబుతున్నారు. అంతేకాకుండా కారుమూరి కుటుంబ సభ్యులు పెట్టుకున్న బెయిల్ పిటిషన్లను సిట్ గట్టిగా వ్యతిరేకిస్తోంది. మద్యం రవాణాకు సంబంధించి సబ్ కాంట్రాక్టులు పొందిన కారుమూరి కుటుంబ సభ్యులు 85 శాతం డబ్బును తమ అకౌంట్లలో డిపాజిట్ చేయించుకున్నారని సిట్ ఆరోపిస్తోంది. వీరిని కస్టడీలోకి తీసుకుని విచారించాల్సివున్నందున ముందస్తు బెయిలు ఇవ్వొద్దని సిట్ హైకోర్టును అభ్యర్థించింది. దీనిపై హైకోర్టు ఈ నెల 18న తీర్పు ఇవ్వనుంది.

ఈ నేపథ్యంలో కారుమూరి కుటుంబంతోపాటు ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న ఇతర వైసీపీ నేతల పరిస్థితి ఉత్కంఠకు గురిచేస్తోంది. ఆయా నేతలు, వారి అనుచరుల అకౌంట్లకు మద్యం రవాణా డబ్బు జమ అయిందని సిట్ ఇప్పటికే ఆధారాలు సేకరించిందని అంటున్నారు. నిర్దేశిత ధరలకు మించి అధికంగా రవాణా చార్జీలు వసూలు చేశారని వీరిపై ప్రభుత్వం అభియోగాలు మోపుతోంది. ఎఫ్ఐఆర్ వేయకముందే పలువురిని అదుపులోకి తీసుకుని బ్యాంకు స్టేట్మెంట్లు, ఇతర ఆధారాలు సేకరించినట్లు చెబుతున్నారు.

వాస్తవానికి ఈ రవాణా కాంట్రాక్టును న్యూఢిల్లీకి చెందిన సిగ్మా సంస్థకు అప్పగించారు. పేరుకే ఈ సంస్థకు కాంట్రాక్టు అప్పగించినా శ్రీ సుదర్శన్ కనస్ట్రక్షన్ సంస్థే చక్రం తిప్పిందని సిట్ ఆరోపిస్తోందని చెబుతున్నారు. సుదర్శన్ సంస్థ వెనుక మాజీ మంత్రి కారుమూరి కుటుంబ సభ్యులు ఉన్నారని చెబుతూ, వారి ముందస్తు బెయిల్ పిటిషన్లను సిట్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ పరిస్థితుల్లో వైసీపీకి చెందిన మాజీ మంత్రి కారుమూరి



కుటుంబ సభ్యులతోపాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇతరులకు ఇబ్బందులు తప్పేలా లేవని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఈడీ కూడా దృష్టి సారించిందనే ప్రచారం మరింత హీట్ పుట్టిస్తోందని చెబుతున్నారు.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

## విద్యార్థి మృతిపై వీడిన మిస్టరీ..

### నాటు తుపాకీతో కాల్చడంతోనే..



ఎలమంచిలి, విశ్వం వాయిస్ న్యూస్ : అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో ఆరో తరగతి విద్యార్థి మృతి ఘటనలో చిక్కుముడి వీడింది. తోటి విద్యార్థి నాటు తుపాకీతో కాల్చడం వల్లే బాలుడు మృతి చెందాడని పోలీసులు నిర్ధరించారు. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి అడవుల్లో వేటకు వెళ్లే అలవాటు ఉంది. వేటకు వెళ్లొచ్చి నాటు తుపాకీని ఇంట్లోనే ఉంచాడు. అతడి కుమారుడు.. తోటి విద్యార్థులతో కలిసి దానితో ఆడుకున్నారు. ఈ క్రమంలో తుపాకీని పేల్చడంతో ఓ బాలుడు అక్కడిక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తుపాకీతో కాల్చిన బాలుడు, అతడి తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## స్టాండ్ తీసుకెళ్తుండగా విద్యుత్ వైర్లు తగిలి.. ఇద్దరి మృతి

దండేపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ : మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మ్యాదరిపేటలో ఇద్దరు వ్యక్తులు విద్యుదాఘాతంతో మృతి చెందారు. మ్యాదరిపేట గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ, కాజీపేట గ్రామానికి చెందిన నాగరాజు.. ఎత్తయిన ఇనుప స్టాండ్‌ను రోడ్డుపై తోసుకుంటూ వెళ్తున్నారు. ఈ క్రమంలో రోడ్డుపై స్టాండ్‌కు విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### వివాహ బంధానికి మచ్చ..


## భర్తకు బీమా చేయించి హత్య




ఏదులాపురం, విశ్వం వాయిస్ న్యూస్ : మద్యానికి బానిసైన భర్త పేరిట బీమా చేయించిన ఓ మహిళ, ఏడాదైనా అతడు చనిపోకపోవటంతో బంధువు సాయంతో హత్య చేసింది. వివాహ బంధానికి మచ్చతెచ్చే ఈ ఘటన ఖమ్మం జిల్లాలో వెలుగుచూసింది. ఖమ్మం రూరల్ సీఐ ముష్కరాజు ఆదివారం ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 2న గ్రామీణ మండలం ఎంవీపాలెం సమీపంలోని ఖమ్మం-కురవి ప్రధాన రహదారి పక్కన ఓ గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. అన్నం ఫౌండేషన్ ఛైర్మన్ అన్నం శ్రీనివాసరావు, సిబ్బంది సహకారంతో శవాన్ని పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన వ్యక్తిని ఖమ్మం నగరం గాంధీనగర్‌కు చెందిన చాగంటి రవి (42)గా నిర్ధరించారు. అతడి మృతిపై అనుమానం వ్యక్తం చేసిన బంధువులు, రవి భార్య చాగంటి ప్రశాంతితోపాటు దేశపోయిన శ్రీనివాస్(ఏ1)పై అనుమానం ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు విచారణలో పోలీసులను విస్తుగొలిపే విషయాలు బయటపడ్డాయి. భార్య ప్రశాంతి(ఏ5)నే ఈ హత్య చేయించినట్టు తేలింది. చాగంటి రవి, ప్రశాంతికి 20 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. రవి ఆటో డ్రైవర్‌గా పని చేస్తుండేవాడు. మద్యానికి బానిసైన అతను తరచూ భార్యతో గొడవపడేవాడు. దీనికి తోడు అనారోగ్యానికి గురయ్యాడు. ఈ పరిస్థితుల్లో భర్త చనిపోతాడని భావించిన ప్రశాంతి అతడి పేరిట ఇన్సూరెన్స్ చేయించింది. రవికి వరుసకు బావమరిది అయ్యే దేశపోయిన శ్రీనివాస్(ఏ1) సాయం తీసుకుంది. అతన్ని హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని ప్రశాంతి, శ్రీనివాస్ నిర్ణయించుకున్నారు. ఈ నెల 2న తన ఆటోలో రవిని తీసుకెళ్లాడు. మార్గంమధ్యలో అతనికి మద్యం తాగించి ఖమ్మం గ్రామీణ మండలం ఎంవీపాలెం శివారు ప్రాంతంలో వదిలేసి వెళ్లిపోయాడు. మద్యం మత్తులో అక్కడే తిరుగుతున్న రవిని ముందస్తు పథకంలో భాగంగా జోగి వెంకటేశ్(ఏ3)కి చెందిన కారును జోగి రాజ్‌కుమార్(ఏ2) వేగంగా నడుపుతూ వెనక నుంచి ఢీకొట్టి హత్య చేశాడు. హత్యకు చిలుక్కాయలపాడుకు చెందిన జోగి రాంబాబు(ఏ4) సహకరించాడు. నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు, ప్రశాంతిని త్వరలో అరెస్టు చేయనున్నట్టు సీఐ ముష్కరాజు తెలిపారు.

## గచ్చిబౌలిలో కల్తీ మాఫియా గుట్టు రట్టు..

### రూ.21 లక్షల నకిలీ పదార్థాలు స్వాధీనం



గచ్చిబౌలి, విశ్వం వాయిస్ న్యూస్ : హైదరాబాద్ గచ్చిబౌలిలో పోలీసులు కల్తీ మాఫియా గుట్టు రట్టు చేశారు. 5 వేల లీటర్ల కల్తీ వంట నూనె, 5 టన్నుల కల్తీ గోధుమ పిండి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.21 లక్షల విలువ చేసే నకిలీ పదార్థాలను సీజ్ చేశారు. గచ్చిబౌలిలోని ఓ గోదాములో కల్తీ ఆహార పదార్థాలు ఉన్నట్లు సమాచారం అందుకున్న ఎస్‌ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. నిత్యావసరాలు కల్తీ చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### లంచం తీసుకుంటూ

## ఏసీబీకి చిక్కిన సైబర్‌క్రైమ్ ఎస్సైలు



హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఇద్దరు ఎస్సైలు ఏసీబీకి చిక్కారు. రూ. లక్ష లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఓ కేసులో నిందితుడికి 41 నోటీసులు ఇచ్చేందుకు ఎస్సైలు లంచం డిమాండ్ చేశారు. ఫిర్యాదుదారు నుంచి లంచం తీసుకుంటుండగా బాబు నాయక్, ప్రమోద్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆ పోలీస్‌స్టేషన్‌లో సోదాలు చేపట్టారు.

### భార్యను హత్య చేసి..

## మృతదేహాన్ని లారీలో తీసుకెళ్లి

పెద్దపప్పూరు, విశ్వం వాయిస్ న్యూస్ : అనంతపురం జిల్లా తాడిపత్రిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమెను హత్య చేశాడు. కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం నల్ల మేకలపల్లికి చెందిన సుధాకర్ తాడిపత్రి పట్టణానికి చెందిన శ్రీలేఖను(26) కొన్నేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. భార్యపై అనుమానంతో కొన్నేళ్లుగా విడిగా ఉంటున్నాడు. ఈ క్రమంలో తాడిపత్రిలో ఉన్న శ్రీలేఖను ఎల్లనూరు రోడ్డు సమీపంలో హత్య చేశాడు. మృతదేహాన్ని లారీలో తీసుకెళ్లి ముచ్చుకోట అటవీప్రాంతంలో పడేశాడు. అనంతరం తానే హత్య చేశానంటూ పెద్దపప్పూరు పోలీసుస్టేషన్‌లో లొంగిపోయాడు.

## కారు బీభత్సం.. బైక్‌ను రెండు కి.మీ. దూరం ఈడ్చుకెళ్లి



హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : నగరంలోని మైలార్ దేవ్‌పల్లి మెహ్‌ఫిల్ హోటల్ సమీపంలో ఓ కారు బీభత్సం సృష్టించింది. మద్యం మత్తులో వాహనం నడిపిన డ్రైవర్.. నలుగురు ద్విచక్ర వాహనదారులను గాయపర్చాడు. కారు కింద ఓ బైక్ ఇరుక్కుపోయినా.. రెండు కిలోమీటర్ల దూరం వరకు ఈడ్చుకెళ్లాడు. స్థానిక యువకులు ఆ కారును వెంబడించి హాఫీజ్‌బాబా నగర్ వద్ద అడ్డుకున్నారు. సంతోష్ నగర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నంబర్ ప్లేట్ లేకుండానే అతడు వాహనాన్ని తిప్పుతున్నట్లు గుర్తించారు.

# హెల్త్ వాయిస్

## అన్నం తిన్నాక పండ్లు తింటే ఏమవుతుంది..?

### మీ బాడీలో ఏం జరుగుతుందో తెలిస్తే షాకే..



పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయని అందరికీ తెలుసు. కానీ మీరు వాటిని తినే సమయం మీ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని మీకు తెలుసా? చాలామంది భోజనం ముగిశాక డెజర్ట్‌గా పండ్లను తింటుంటారు. అయితే ఇది అమృతమా లేక జీర్ణవ్యవస్థకు శాపమా? భోజనం తర్వాత వెంటనే పండ్లు తింటే కడుపులో ఏం జరుగుతుంది? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నది కాదనలేని సత్యం. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే పండ్లు మనల్ని రోగాల నుండి రక్షిస్తాయి. అయితే చాలామంది భోజనం ముగిసిన తర్వాత డెజర్ట్ లాగా పండ్లను తింటుంటారు. మరి ఇలా భోజనం తర్వాత వెంటనే పండ్లు తినడం సరైనదేనా? దీనివల్ల జీర్ణవ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుంది? ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారో వివరంగా తెలుసుకుందాం.

**ఎందుకు జాగ్రత్తగా ఉండాలి?**

సాధారణంగా పండ్లలో ఉండే సహజ చక్కెరలు, ఫైబర్ చాలా త్వరగా జీర్ణమవుతాయి. కానీ మనం తినే భారీ భోజనంలోని ప్రోటీన్లు, కొవ్వులు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. భోజనం తర్వాత వెంటనే పండ్లు తింటే, అవి జీర్ణకోశంలో భోజనంతో కలిసిపోయి జీర్ణ ప్రక్రియను మందగింపజేస్తాయి. దీనివల్ల కొంతమందిలో గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తవచ్చు. ముఖ్యంగా ఐబీఎస్ లేదా ఫ్రక్టోజ్ అసహనం ఉన్నవారు భోజనం తర్వాత పండ్లు తింటే అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉంది.

**పోషకాలు అందవా? అపోహలు vs వాస్తవాలు**

భోజనంతో పాటు పండ్లు తింటే పోషకాలు అందవని చాలామంది నమ్ముతుంటారు. కానీ ఇందులో నిజం లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మానవ జీర్ణవ్యవస్థ ఆహారం నుండి గరిష్ట పోషకాలను గ్రహించేలా రూపొందించబడింది. చిన్న ప్రేగు చాలా పొడవుగా ఉండి, పోషకాలను నెమ్మదిగా, సమర్థవంతంగా గ్రహిస్తుంది. కాబట్టి భోజనం తర్వాత పండ్లు తిన్నా పోషకాల లోపం ఏర్పడదు.

**జీర్ణక్రియకు తోడ్పడే సూపర్ పండ్లు**

అన్ని పండ్లు భోజనం తర్వాత ఇబ్బంది కలిగించవు. కొన్ని పండ్లు జీర్ణక్రియను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తాయి. బొప్పాయి, పైనాపిల్‌లో ఉండే ఎంజైమ్‌లు మనం తిన్న ఆహారంలోని ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి. కివి, బెర్రీలు కూడా భోజనం తర్వాత సులభంగా జీర్ణమై, శరీరానికి మేలు చేస్తాయి.

**నిపుణుల సలహా**

మీకు జీర్ణ సంబంధిత సమస్యలు ఏవీ లేకపోతే భోజనం తర్వాత పండ్లు తీసుకోవచ్చు. అయితే పండ్ల నుండి పూర్తి ప్రయోజనం పొందాలనుకుంటే, భోజనానికి గంట ముందు లేదా రెండు గంటల తర్వాత తీసుకోవడం ఉత్తమ వ్యూహమని నిపుణులు సూచిస్తున్నారు.

## మల్టీవిటమిన్ తీసుకోవడం మంచిదా.. చెడ్డదా..?

### నిపుణులు ఏం చెబుతున్నారంటే..?

పని ఒత్తిడి, అనారోగ్యకరమైన జీవనశైలి, పెరుగుతున్న ఫాస్ట్ ఫుడ్ వినియోగం కారణంగా, చాలా మంది వారి ఆహారంలో అవసరమైన పోషకాలను పొందడం లేదు. అందువల్ల, కొంతమంది వారు తాము స్వయంగా మల్టీవిటమిన్లను తీసుకోవడం ప్రారంభించారు. కొందరు దీన్ని రోగనిరోధక శక్తి పెంచడానికి, అలసట తగ్గించడానికి, లేదా శక్తిని పొందడానికి ఉపయోగిస్తారు. నేటి ఉరుకులు పరుగుల జీవనశైలిలో చాలా మందికి తమ ఆహారంపై సరైన శ్రద్ధ పెట్టడం కష్టంగా మారింది. ఫలితంగా, శరీరానికి అవసరమైన పోషకాలను అందించడానికి మల్టీవిటమిన్ల వైపు ఆసక్తి పెరుగుతుంది. మల్టీవిటమిన్లు అనేవి విటమిన్లు A, B, C, D, E, ఇనుము, కాల్షియం, జింక్ వంటి వివిధ విటమిన్లు, నిజాలను కలిగిన సప్లిమెంట్లు. ఇవి శరీరంలో పోషక లోపాలను భర్తీ చేయడంలో సహాయపడతాయి. సాధారణంగా, ఆహారం అసమతుల్యంగా ఉన్నప్పుడు లేదా విటమిన్/ఖనిజ లోపం ఉన్నప్పుడు వైద్యులు మల్టీవిటమిన్లను సిఫార్సు చేస్తారు. పని ఒత్తిడి, అనారోగ్యకరమైన జీవనశైలి, పెరుగుతున్న ఫాస్ట్ ఫుడ్ వినియోగం కారణంగా, చాలా మంది వారి ఆహారంలో అవసరమైన పోషకాలను పొందడం లేదు. అందువల్ల, కొంతమంది వారు తాము స్వయంగా మల్టీవిటమిన్లను తీసుకోవడం ప్రారంభించారు. కొందరు దీన్ని రోగనిరోధక శక్తి పెంచడానికి, అలసట తగ్గించడానికి, లేదా శక్తిని పొందడానికి ఉపయోగిస్తారు.

**రోజువారీ మల్టీవిటమిన్ తీసుకోవడం మంచిదా?**

RML హాస్పిటల్‌లో మెడిసిన్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి దీనిపై స్పందించారు. ప్రతీ ఒక్కరికీ రోజువారీ మల్టీవిటమిన్ అవసరం ఉండదు. సమతుల్యమైన ఆహారం (పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, పప్పు, ప్రోటీన్) తీసుకుంటే, శరీరం సాధారణంగా అవసరమైన విటమిన్లు, ఖనిజాలను పొందుతుంది. కాబట్టి, రోజువారీ మల్టీవిటమిన్ తప్పనిసరి కాదు, అది ఖచ్చితంగా అవసరమైన సందర్భాల్లో మాత్రమే తీసుకోవాలని సూచించారు. కొన్ని విటమిన్లు అధికంగా తీసుకుంటే శరీరానికి హానికరం అవుతాయి. కాబట్టి, మల్టీవిటమిన్లను వైద్య సలహాతో మాత్రమే తీసుకోవడం మంచిది, ముఖ్యంగా పోషక లోపం ఉన్నవారికి.




**ఎవరు మల్టీవిటమిన్లు తీసుకోవాలి?**


అసమతుల్య ఆహారం తీసుకునేవారు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే స్త్రీలు, కొన్ని వైద్య పరిస్థితులు ఉన్నవారు, దీర్ఘకాలిక అలసట, బలహీనత లేదా పోషకాహార లోపం ఉన్నప్పుడు కూడా వైద్యులు సప్లిమెంట్లను సిఫార్సు చేస్తారు. కానీ, ప్రతి వ్యక్తి అవసరాలు భిన్నంగా ఉంటాయి, కాబట్టి మల్టీవిటమిన్లు ప్రారంభించే ముందు వైద్యుని సంప్రదించడం మంచిది.

**ముఖ్యమైన సూచనలు**

మల్టీవిటమిన్లు సమతుల్య ఆహారం ప్రత్యామ్నాయంగా ఉండకూడదు. పండ్లు, ఆకుపచ్చ కూరగాయలు, ధాన్యాలు, పప్పు, పాలు వంటి సహజ ఆహారాలు శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలను అందిస్తాయి. సప్లిమెంట్లు సురక్షితంగా ఉండటానికి, సరైన మోతాదులో, సరైన సమయంలో మాత్రమే తీసుకోవాలి.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



## వార్తా ప్రభావం.. సమస్యకు పరిష్కారం!



ఇంటింటికి కులాయి నీళ్లు..

వృధాగా డ్రైనేజీ పాలేనా..!

నిత్యం విపరీతమైన నీటి వృథా జరుగుతున్నా పట్టని అధికార యంత్రాంగం

తాత్కాలిక మరమ్మతులతోనే నెట్టుకొస్తున్న వైనం - శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికుల డిమాండ్

**విశ్వం వాయిస్ కథనం ఎఫెక్ట్**

**పైప్‌లైన్ లీకేజీ సరిచేసిన పంచాయతీ సిబ్బంది**

**సమస్యపై త్వరిత గతిన స్పందించిన ఎంపీడీవో శ్రీనివాస్**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాయవరం గ్రామంలో కొంతకాలంగా లీకేజీ అవుతూ నీరు వృథా అవుతున్న పైప్ లైన్ సమస్యపై ఇటీవల ఫిబ్రవరి 28వ తేదీన విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో ప్రచురితమైన "ఇంటింటికి కులాయి నీళ్లు.. వృధాగా డ్రైనేజీ పాలేనా.!" వార్తకు అధికారులు స్పందించి, గ్రామ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ ప్రతిరోజూ నీరు వృథా అవుతున్న సమస్యపై వార్త వెలువడిన వెంటనే గ్రామ పంచాయతీ అధికారులు దృష్టి సారించి, పరిష్కరించినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. దినపత్రిక ద్వారా సమస్య తెలుసుకున్న ఎంపీడీవో పంచాయతీ సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపించి, పైప్‌లైన్‌ను పరిశీలించిన వెంటనే మరమ్మతు పనులు చేపట్టేలా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మార్చి 5వ తేదీన సదరు పైప్‌లైన్‌ను పూర్తిగా సరిచేసి లీకేజీ సమస్యను పరిష్కరించినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. గ్రామ సమస్యను వార్త రూపంలో వెలుగులోకి తీసుకురావడంతో అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు.

## నాటు సారా స్థావరాలపై దాడులు

### పలువురిపై కేసులు

**గ్రామాల్లో నాటు సారా తయారు చేసినా, విక్రయించినా సమాచారం ఇవ్వండి : ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్**





**రంపచోడవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** డిప్యూటీ కమిషనర్ ఎక్సైజ్ విశాఖపట్నం, అసిస్టెంట్ కమిషనర్ అనకాపల్లి, ఎక్సైజ్ సూపరిండెంట్ పోలవరం వారి ఆదేశాల మేరకు రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల రాజవొమ్మంగి మండలంలో గడిచిన పది రోజులలో జరిపిన దాడులలో పట్టుపడ్డ నిందితుల వివరాలను సోమవారం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వివరించారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం వట్టిగడ్డ గ్రామంలో ఐదు లీటర్ల నాటసారాతో ఒక మహిళపై కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా రంపచోడవరం ఎక్సైజ్ సూపర్డెంట్ టాస్క్ ఫోర్స్ వారు రేవతి పాలెం గ్రామంలో 5 లీటర్ల నాటి సారితో ఒక వ్యక్తిని మరియు ధోనేలపాలెం గ్రామంలో ఐదు లీటర్ల నాటు సారాయితో ఇంకొక ముద్దాయి పై కేసు నమోదు చేయడం జరిగినది. అదేవిధంగా అసిస్టెంట్ కమిషనర్ అనకాపల్లి వారి సిబ్బంది జరిపిన దాడులలో లాగరాయి గ్రామంలో 20 లీటర్ల సారాయి తో ఒక వ్యక్తిని మరియు రాజవొమ్మంగి గ్రామంలో 10 లీటర్లు సారాయితో ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేయడం జరిగింది అని రంపచోడవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపినారు. అలాగే సోమవారం రాజవొమ్మంగి మండలం పై విస్తృత దాడులు చేసి పాత కేసులలో అరెస్టు కాకుండా ముద్దాయిలుగా ఉన్న మారేడు బాక గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని, రేవతి పాలెం గ్రామానికి చెందిన ఇంకొక వ్యక్తిని, అమీనాబాద్ గ్రామానికి చెందిన వేరొక వ్యక్తిని మొత్తం ముగ్గురిని అదుపులోనికి తీసుకొని రిమాండ్ కు పంపించడం జరిగిందని పాత నేరస్తులు అయిన ఐదుగురు ముద్దాయిలను రాజవొమ్మంగి తహసిల్దార్ ఎదుట బైండోవర్ నిమిత్తం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. రంపచోడవరం పరిధిలో నాటు సారాయి సమాచారం ఉన్నయెడల రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ నకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.

## వైకాపా ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తోంది

- మహిళల భద్రతకోసం కూటమి ప్రభుత్వం కృషి
- నిన్నటి ఘటనలో బాధితుడికి మెడికల్ బిల్లు భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున చెల్లిస్తాం
- బాధితులను పరామర్శించిన అనంతరం మీడియాతో ఎమ్మెల్యే వాసు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏ సంఘటన జరిగినా వైసిపి వాళ్ళు దౌర్భాగ్య రాజకీయాలు చేస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విమర్శించారు. ఎక్కడైనా దురదృష్టకర సంఘటన జరిగితే అయ్యో అలా జరగకూడదని, ఎవరూ చనిపోకూడదని కోరుకోవడం సహజమని అయితే ఇందుకు భిన్నంగా వైసిపి వాళ్ళు ఆలోచన ఉందని ఆయన ఎద్దేవా చేసారు. ఇటీవల జరిగిన దాడితో గాయపడి యూనివర్సల్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విజయ కుమార్ ను, అతని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరామర్శించి హాస్పిటల్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. బొల్లినేని ఆసుపత్రిలో ఫార్మశీ ఇంటర్న్ షిప్ చేస్తున్న నాగాంజలి అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటనకు సంబంధించి ఆమె కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చినమేరకు పోస్టల్ కాలనీలోని జనసేన పార్టీ రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జ్ అనుశ్రీ సత్యనారాయణ ఇంటి వద్ద ఆయనతో కలిసి నాగాంజలి తండ్రికి రెండు లక్షల రూపాయలను భవాని చారిటబుల్ ట్రస్టు తరపున అందజేశామని ఎమ్మెల్యే వాసు గుర్తుచేశారు. మరి సంఘటన జరిగినపుడు ఇక్కడ వైసిపి నాయకులు గొడవ చేసి, జగన్మోహన్ రెడ్డి దగ్గరకు తీసుకెళ్లి సాయం చేస్తామని చెప్పి, ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. సాయం చేయడానికి చేయి రావడం లేదా అని ఎమ్మెల్యే వాసు నిలదీసారు. అధికారం ఉంటేనే సాయమా, అధికారం లేకపోతె మీకు అవసరం లేదా అన్నారు. ఇక నిన్నటి రోజున విజయకుమార్ అనే వ్యక్తిపై అప్పారావు అనే వ్యక్తి దాడి చేసి గాయపరచడం దారుణమని ఎమ్మెల్యే వాసు అన్నారు. గతంలో ఇదే అప్పారావు అనే వ్యక్తి అనేక రకాల దాడులు చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వస్తే మహిళల భద్రతకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినమేరకు, అధికారంలోకి వచ్చాక అతడిపై రౌడీ షీట్ ఓపెన్ చేయించామని ఆయన అన్నారు. ఇప్పుడు చేసిన దాడికి సంబంధించి అరెస్టు చేసి రిమాండ్‌కి పంపించామని, ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా తప్పుచేసిన వెనకేసుకొని రావడం, ప్రయివేటు సైన్యంలా తిప్పుకోవడం వంటివి కూటమి ప్రభుత్వంలో ఉండవని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేసారు. ఎప్పుడూ లేనివిధంగా ఇలాంటి అల్లరిమూకలపై రౌడీషీట్స్ ఓపెన్ చేసి, ఆదివారాలు పిలిచి కౌన్సిలింగ్ ఇస్తున్నారని, ప్రవర్తన మారకపోతే చర్యలు కూడా ఈ ప్రభుత్వం తీసుకుంటోందని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేసారు. క్రికెట్ టీమ్ నెగ్గితే ర్యాలీలు చేయడానికి సమయం ఉందిగానీ దాడిలో గాయపడినవారికి భరోసా ఇవ్వడానికి సమయం లేదా అని ఆయన ప్రశ్నించారు. దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తికి అయ్యే మెడికల్ బిల్లు మొత్తం భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున చెల్లిస్తామని ఆయన చెప్పారు. అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి కూడా సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు కూటమి ప్రభుత్వంలో పోలీసులు అన్నివిధాలా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వాసు అన్నారు. చేతనైతే మంచి విషయాల్లో, సాయం అందించే విషయాల్లో కల్సి రావాలే తప్ప విమర్శించాలనే ధోరణిలో వెళ్తే, నవ్వుకుంటూనే వింటామని ఆయన అన్నారు.

**ఎమ్మెల్యే వాసుకి కృతజ్ఞతలు**

ముందుగా వచ్చి సాయం అందించి భరోసా ఇచ్చినందుకు ఎమ్మెల్యే వాసుకి బాధితుడి భార్య సుంకర అన్నపూర్ణ కృతజ్ఞతలు తెలిపారు. తన భర్తపై దాడిచేసిన వ్యక్తిని జైలు నుంచి బయటకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. మా ఇంట్లో అందరికీ ప్రాణభయం ఉందని, దాడి చేసిన వ్యక్తి వెనుక ఎవరున్నారో వాళ్లందరినీ బయటకు లాగాలన్నారు. ఉమ్మడి కరెంట్ లో ఉన్న చిన్న లైట్ కోసం వచ్చిన గొడవతో తమపై దాడికి దిగారని చంపేస్తామని బెదిరిస్తునా న్నరని ఆమె ఆందోళన వ్యక్తంచేశారు. ఆడవాళ్ళనే గౌరవం లేకుండా ప్రవర్తించాడని, అందరూ భయంతో ఉన్నామని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే వాసు వెంట ఉన్నారు.

### ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా

## సమస్యలకు పరిష్కారం : జెసి శుభం నొక్వాల్



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలో గిరిజనుల భూ సమస్యల పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని పోలవరం జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ శుభం నొక్వాల్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ హాలులో రెవెన్యూ సమస్యలు, భూ సమస్యలు, కొత్త డి పట్టాలు సమస్యలు,భూ సేకరణ, వెబ్ లాండ్ సమస్యలకు సంబంధించిన కౌంటర్లలో సమస్యల దరఖాస్తులు సమర్పించిన వాటిని వేగవంతంగా వారి వారి అర్హతను బట్టి సమస్యలు పరిష్కరించే విధంగా పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం నొక్వాల్,ఎపిఓ జనరల్ డిఎస్ వి రమణ, రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం నొక్వాల్ మాట్లాడుతూ పోలవరం జిల్లా రంపచోడవరంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ సమస్యలపై మొత్తం 7 సమస్యల దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు జిల్లాలోని ఆయా మండలాల తాసిల్దారులకు సమస్యల దరఖాస్తులు పంపించి ప్రభుత్వ నిబంధన ప్రకారం దరఖాస్తుదారుల అర్హతలను బట్టి సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతివారం రెవెన్యూ శాఖకు వచ్చిన సమస్యల దరఖాస్తులు ఎన్ని పరిష్కరించినవి ఎన్ని పరిష్కరించినవి, ఇంకా ఎన్ని దరఖాస్తులు పరిష్కరించవలసి ఉన్నది ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సంప్రదించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రెవిన్యూ శాఖలో రెవెన్యూ రికార్డులలో భూ సమస్యలకు సంబంధించిన రికార్డులన్నీ పరిశీలించి దరఖాస్తుదారునికి సమస్య పరిష్కరించినది లేనిది అదేవిధంగా పరిష్కారం కానీ ఎడల ఎందుకు పరిష్కారం కాలేదో నివేదికల ద్వారా తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు పి.బాలాజీ, కరక సత్యనారాయణ, ఏ సత్యనారాయణ, సిహెచ్ శ్రీనివాసరావు, దొరకయ్య, వేణుగోపాల్, అమ్మాజీ, సాయద్ చందు, ధర్మేందర్ కుమార్, సరస్వతి, శ్రీనివాసరావు, బ్రహ్మజీ, తాసిల్దార్లు డిప్యూటీ తాసిల్దారులు సరిత, శ్రీధర్,శివ,జనార్ధన్, సాంబశివరావు,విలేజ్ రెవెన్యూ అధికారులు సిహెచ్ రవికుమార్, సత్యనారాయణ,శివకుమార్, బత్తుల ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి వాహనదారుడు ఎదుటివారి భద్రతకు

## సైతం బాధ్యత వహించాలి

**రోడ్డు భద్రతపై వాహనదారులకు పలు సూచనలు చేసిన అనపర్తి ఎస్సై శ్రీను నాయక్**



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు గానూ ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని అనపర్తి ఎస్సై ఎల్.శ్రీను నాయక్ సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. వాహనదారులు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా రెండు చక్రాల వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించ కూడదని, నిర్దేశించిన వేగ పరిమితిని పాటించాలన్నారు. అలాగే రోడ్డుపై లైన్ డిసిప్లిన్ పాటిస్తూ, పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి వాహనదారుడు ఎదుటివారి భద్రత పట్ల బాధ్యత వహించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరిస్తూ, వాహనాలను సకాలంలో సర్వీసింగ్ చేయించుకోవడం ద్వారా సైతం ప్రమాదాలను తగ్గించవచ్చని వివరించారు.రోడ్డు సంకేతాలను గౌరవించాలని, రాత్రి సమయంలో హెడ్‌లైట్లు వినియోగించాలని ఎస్సై సూచించారు. అవసరం లేకుండా ఓవర్‌టేక్ చేయకుండా జాగ్రత్తగా సమయపాలన పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని సూచించారు. అలసటగా అనిపించినప్పుడు వాహనం ఆపి విశ్రాంతి తీసుకోవాలని, అశ్రద్ధ తగదని హితవు పలికారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని, పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు ట్రాఫిక్ నియమాలపై విద్య అందించడం అవసరమని ఎస్సై ఎల్. శ్రీను నాయక్ తెలిపారు.

**ఎస్సై శ్రీను నాయక్ విధానాలపై ప్రశంసలు**


రోడ్డు భద్రత విషయంలో వాహనదారులను అప్రమత్తం చేయడమే కాక పలు సందర్భాలలో వాహనదారులు భద్రత ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో అని తనిఖీలు నిర్వహిస్తూ, వారిని అప్రమత్తం చేయడమే కాక, వారి చేత ప్రతిజ్ఞ చేయించి ఎంతో బాధ్యతగా వ్యవహరించే శ్రీను నాయక్ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాలను మండలంలోని పలువురు కొనియాడుతూ అభినందనలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్‌పిసికి ఆంధ్రప్రదేశ్‌లో బంగారు భవిష్యత్ ఉంది

- ఏపి మీడియా కో-ఆర్డినేటర్‌గా 'జమ్ముగంటి మోహన్' నియామకం
- మేడా శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఓటును ఇవ్వండి సంపదను ఇస్తాం అనే జాతీయ నినాదంతో పోరాడుతున్న రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఉద్యమ స్ఫూర్తికి ఆకర్షతుడైన గుంటూరు నివాసి సీనియర్ పాత్రికేయులు జమ్ముగంటి మోహన్ ను ఆ పార్టీ ఏపి మీడియా కో-ఆర్డినేటర్ గా అర్పిసి కో- ఆర్డినేటర్ పంగులూరి బుచ్చిబాబు సూచనల మేరకు అర్పిసి అధినేత మేడా శ్రీనివాస్ నియమించినట్లు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు ఈ రోజు అధికారికంగా ప్రకటించారు. సుమారు 29 ఏళ్ల నుండి ప్రజా సమస్యలు,రాష్ట్ర ప్రయోజనాలు, పేదరికం లేని సమాజ నిర్మాణం, మానవ హక్కుల భద్రత, మెరుగైన పౌర సేవలు పట్ల అంకిత బావంతొ అలుపెరగని పోరాట ఉద్యమం చేస్తున్న మా అధినేత మేడా శ్రీనివాస్ ఆలోచనలు , ఆదర్శవంతమైన స్ఫూర్తి సమాజానికి ఎంతో అవసరం అని గుర్తించి అర్పిసి పార్టీలో చేరుతున్నట్టు జమ్ముగంటి మోహన్ తెలిపారు . మరి ముఖ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా, వైద్య విధానాన్ని రద్దు చేసి ఆ స్థానంలో మెరుగైన విద్యా - వైద్య ప్రమాణాలను అమలు చేసే దిశగా శ్రమిస్తున్న మేడా శ్రీనివాస్ తోనే ఆంధ్రప్రదేశ్ కు బంగారు భవిష్యత్ వుంటుందని బావించి అర్పిసి పార్టి లో చేరటానికి ప్రధాన కారణం అన్నారు . నా మీద నమ్మకంతొ నాకు రాష్ట్ర స్థాయిలో భాద్యతలు అప్పగించిన మా పార్టి అధినేత మేడా శ్రీనివాస్ నమ్మకానికి అనుగుణంగా పార్టి అభివృద్ధికి కృషి చేస్తానని,త్వరలో గుంటూరు ఇతర జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేయటానికి శ్రమిస్తానని , నన్ను మేడా శ్రీనివాస్ కు సిఫార్సు చేసిన పంగులూరి బుచ్చిబాబుకి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తున్నట్టు ఏపి మీడియా కో-ఆర్డినేటర్ గా నియమితులైన జమ్ముగంటి మోహన్ ఉద్విగ్నబరితంగా తెలిపారు.

# గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి మంత్రి సుభాష్ భరోసా

**ప్రజల ముంగిటకే ఆరోగ్య సేవలకు శ్రీకారం - రూ.2కోట్లతో గ్రామీణ సంచార వైద్యశాల, 3 కంటైనర్ హెల్త్ క్లినిక్ లు ప్రారంభం**
**నెరవేరిన మంత్రి సుభాష్ ఆశయం - మంత్రి వాసంశెట్టి సుభాష్ సంకల్పానికి కియా సంస్థ చేయూత**
**రామచంద్రపురం నియోజకవర్గంలో 3 కంటైనర్ హెల్త్ క్లినిక్‌లు, ఒక సంచార వైద్యశాల ప్రారంభంతో ప్రజల్లో హర్షం**



**రామచంద్రపురం/ గంగవరం/ కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజల ఆరోగ్య భద్రతకు మరో కీలక అడుగు పడింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో ద్రాక్షారామం, కె.గంగవరం, కాజులూరు మండలాల్లో ఏర్పాటు చేసిన మూడు కంటైనర్ హాస్పిటల్ క్లినిక్‌లు, ఒక గ్రామీణ సంచార వైద్యశాల (డాక్టర్ ఆన్ వీల్స్) సేవలను మంత్రి సుభాష్, కియా మోటార్స్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టీ హూ ఇన్ కిమ్, సీనియర్ లీగల్ అడ్వైజర్ జింగో యాన్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తాను కలగన్న స్వప్నం నేడు కార్యరూపం దాల్చడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లు, సంచార వైద్యశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్నవారు కేవలం ఒక మిస్డ్ కాల్ ఇస్తే ఎలక్ట్రికల్ ఆటో వారి ఇంటి వద్దకు వెళ్లి రోగులను ఆసుపత్రికి తీసుకు వస్తుందని, అక్కడ వైద్యుల పరీక్షలు, మందులు, రక్త పరీక్షలు తక్షణమే పూర్తి చేస్తామని మంత్రి వివరించారు. అధునాతన టెక్నాలజీ అయిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టెతస్కోప్ సహాయంతో గుండె సంబంధిత వ్యాధులను తక్షణమే గుర్తించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ పరీక్షల వివరాలు మొబైల్ యాప్ ద్వారా ముంబై, హైదరాబాద్ నగరాల్లో ఉన్న గుండె నిపుణుల వైద్యులకు వెంటనే చేరి, వారు పరిశీలించి సకాలంలో చికిత్స సూచనలు అందిస్తారని చెప్పారు. కేవలం నామమాత్రపు చార్జీలతో ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లు పనిచేస్తాయని మంత్రి తెలిపారు. ఈ సేవల కోసం కియా మోటార్ సంస్థ తమ CSR నిధుల ద్వారా రెండు కోట్లు కేటాయించినందుకు సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కంటైనర్ హెల్త్ క్లినిక్‌లో డాక్టర్‌తో పాటు వైద్య సిబ్బంది ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సేవలు అందిస్తారని చెప్పారు. గత 19 నెలల్లో తన నియోజకవర్గంలో సుమారు 450 మంది గుండెపోటుతో మరణించారని, అలాంటి మరణాలను నివారించడమే లక్ష్యంగా ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించామని మంత్రి పేర్కొన్నారు. సంచార వైద్యశాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. మరో ఐదు కోట్ల ఓఎన్జీసి సిఎస్ఆర్ నిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సహకారంతో అన్ని రకాల శస్త్ర చికిత్సలు జరిగేలా కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మాణానికి కృషి జరుగుతుందన్నారు. దీనికి దాతలు కూడా స్థలం ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. త్వరలోనే ఈ ప్రక్రియను కూడా వేగవంతం చేస్తామన్నారు. కియా సంస్థ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టీ హూ ఇన్ కిమ్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా మంత్రి సుభాష్ సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు సంస్థ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించడం సాధ్యమై ప్రాణనష్టాన్ని నివారించవచ్చన్నారు. ప్రజల పట్ల మంత్రి సుభాష్ చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ మంత్రి సుభాష్ మార్గదర్శకత్వంలో తమ ఫౌండేషన్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు వైద్య, సామాజిక సేవలు అందిస్తుందని తెలిపారు. సహారా హెల్త్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ శంకర్ మాట్లాడుతూ ఈ కంటైనర్ క్లినిక్‌లలో అందిస్తున్న ఆధునిక వైద్య సేవల వివరాలను సభలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్,అనకాపల్లి బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు, పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను), కాజులూరు ఎంపీడీవో రాంబాబు, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ,గంగవరం సర్పంచ్ కోటి లక్ష్మి నరసమ్మ, గంగవరం గ్రామ సెక్రటరీ భాస్కర లక్ష్మి, మల్లేశ్వరరావు, డిసి సుబ్రహ్మణ్యం, తడాల లోవరాజు, ఏవో సద్గురు మూర్తి, ఎమ్మార్వో శ్రీనివాస్,డాక్టర్ ఓంకార్, రూరల్ మండల టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, పెంకే సాంబశివరావు, వయిట్ల గజలక్ష్మి, కుందూరు సొసైటీ చైర్మన్ జగత రమణ, మేడిశెట్టి బాబి, గంగవరం మండల బిజెపి అధ్యక్షుడు చంద్రరావు, రాఘవేంద్ర, వెంకటరమణమూర్తి, శ్రీరామ్, తోట వెంకన్న, తరపట్ల ఆనంద్, రవ్వ భూషణం, బలుసు శివ, మురార్జీ,గన్ని శ్రీను, ప్రచార కార్యదర్శి చిల్లి నాగేశ్వరరావు ఆయా మండలాల కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా బాల మందిర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలులో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ రామోజు అనురాధ మాట్లాడుతూ ఈనాటి సమాజంలో ప్రతి విషయంలో మహిళలు ముందున్నారు అని మహిళలు చైతన్యంవతంగా ఉంటే సమాజం బాగుపడుతుందన్నారు. ఈనాడు మహిళలు రాజకీయ ఆర్థిక వ్యాపార రంగాలలో అభివృద్ధి సాధించారని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులను కరస్పాండెంట్ రామోజు అనురాధ విద్యార్థులు సన్మానించారు తదుపరి ఉపాధ్యాయులు విద్యార్థులు కరస్పాండెంట్ ను షాలువాలు, దండ, మోమెంటో తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రదాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు.

## అభినందనలు తెలియజేసి శాలువ కప్పి సత్కారం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు అభినందనల వెల్లువ కొత్తపేట అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పల్లి మంగాదేవి వైస్ చైర్మన్‌గా నియమితులైన కంఠం శెట్టి శ్రీనివాసరావులను మర్యాదపూర్వకంగా మార్కెట్ కమిటీ సెక్రటరీ మరియు ఆఫీసు సిబ్బంది కలిసి అభినందనలు తెలియజేశారు. ఇరువురిని వారి వారి స్వగృహంల ప్రత్యేకంగా కలిశారు. అదేవిధంగా పలివెల గ్రామ టిడిపి నాయకులు గౌడ సంఘ నాయకులు అత్తిలి వెంకటేశ్వరరావు తదితరులు అభినందనలు తెలియజేశారు. వీరికి సాలువ కప్పి సత్కారం చేశారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**రూ.32.40 లక్షల బంగారం, వెండి స్వాధీనం**





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు,రాత్రి వేళల్లో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల అంతరాష్ట్ర దొంగల ముఠాను ఆలమూరు పోలీసులు అరెస్ట్ చేసి భారీ ఎత్తున బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా (ఐపీఎస్) వివరాలు వెల్లడించారు. గత ఫిబ్రవరి 14న జత్తుక లక్ష్మీ పార్వతి అనే మహిళ ఫిర్యాదు మేరకు ఆలమూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, పోలీసులు దర్యాప్తు చేపట్టి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో కంచెర్ల జార్జ్ బెన్నీ, సన్నపు శ్రీ చరణ్ ఇద్దరూ ఆలమూరు మండలం పెద్దపళ్ళ గ్రామానికి చెందినవారు కాగా, ఉందుర్తి ఆనంద్ కుమార్ కపిలేశ్వరపురం మండలం తాతపూడి గ్రామానికి చెందినవాడు. నిందితుల వద్ద నుండి పోలీసులు 203.650 గ్రాముల బంగారం,765 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకోగా వాటి మొత్తం విలువ సుమారు రూ.32,40,000 ఉంటుందని అంచనా వేశారు. నిందితులలో ఒకరైన జార్జ్ బెన్నీపై గతంలో ఆలమూరు, రావులపాలెం పోలీస్ స్టేషన్లలో దొంగతనం మరియు గంజాయి కేసులు నమోదై ఉండగా, ఆనంద్ కుమార్‌పై కూడా గంజాయి కేసు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్‌ను సమర్థవంతంగా నిర్వహించిన కొత్తపేట యాస్ డి పి ఓ సుంకర మురళీ మోహన్, రావులపాలెం రూరల్ సి ఐ విద్యాసాగర్, అమలాపురం సి సి ఎస్.సి ఐ గజేంద్ర కుమార్, ఆలమూరు యాస్ఐ నరేష్ మరియు వారి బృందాన్ని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేకంగా అభినందించారు.

**ముఖ్యమంత్రి సహాయనిధితో**

# పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు

**చేతికి ఎముక లేకుండా సహాయనిధి అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు : కొత్తపేట ఎమ్మెల్యే బండారు**



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధితో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతికి ఎముక లేకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సహకారం అందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అందులో భాగంగా సోమవారం రూ.51,32,571లు అందించడం జరిగిందన్నారు.మానవసేవే మాధవ సేవగా భావించి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఎక్కడా లోటు లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు ఇచ్చిన వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఎప్పటికప్పుడు చెక్కులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్తపేట నియోజకవర్గ పరిధిలో ఎవరికైనా సీఎం రిలీఫ్ ఫండ్ అవసరమైతే ఆసుపత్రిలో బిల్లులు తమకు అందిస్తే సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. వైసీపీ పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎవ్వరికీ దొరికేది కాదని, వారికి కావలసిన కొద్దిమందికే పరిమితమయ్యేదని ఆయన విమర్శించారు. నేడు వారు వీరు అని లేకుండా అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఇంతటి బృహత్తరమైన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు సర్వదా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 24 మందికి రూ.22,49,532లు, రావులపాలెం మండలానికి చెందిన 20మందికి రూ.12,07,081లు, కొత్తపేట మండలానికి చెందిన 17మందికి రూ.9,86,235లు, ఆలమూరు మండలానికి చెందిన 12మందికి రూ.6,89,723లు, మొత్తం 66 రీయంబర్స్మెంట్,7 ఎల్వోసీలు కలిపి రూ.51,32,571ల విలువైన చెక్కులను అందజేశారు.

## పాడె మోసిన మంత్రి సుభాష్

**కార్యకర్తకు కడసారి గౌరవం...**

**వేగాయమ్మపేటలో టేకుమూడి వెంకటరమణ అంత్యక్రియల్లో మంత్రి సుభాష్ పాల్గొని నివాళులు**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కుటుంబ పెద్దను కోల్పోయి కష్ట కాలంలో ఉన్న కుటుంబానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పార్టీ కార్యకర్తల పట్ల తనకున్న అనుబంధాన్ని మరోసారి చాటు కున్నారు. రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలోని రూరల్ మండలం వేగాయమ్మపేట గ్రామా నికి చెందిన గ్రామ అధ్యక్షుడు టేకుమూడి వెంకటరమణ అకాల మరణం చెందడంతో మంత్రి సుభాష్ వారి పార్థివ దేహాన్ని సోమవారం సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ స్వయంగా వెంకటరమణ పాడె మోసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం పార్థివ దేహంపై తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి గౌరవ నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు టేకుమూడి వెంకటరమణ పార్టీకి అండగా నిలబడి నిస్వార్థంగా సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని మంత్రి సుభాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, మాజీ అధ్యక్షులు పితాని భద్రరావు, కూటమి పార్టీ నాయకులు మేకా జానకిరామయ్య, బొమ్మ బాలకృష్ణ, గారపాటి జోగారావు, కొమరిన బాబి తదితరులు పాల్గొని వెంకటరమణకు నివాళులర్పించారు.

## టి20 ప్రపంచ విజేత ఇండియా క్రికెట్ టీమ్ అభినందనలు

**యువతను క్రీడల వైపు ఆసక్తి చూపడానికి స్టేడియాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలి**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** టి20 ప్రపంచ కప్ విజేత భారత్ క్రికెట్ జట్టుకు అభినందనలు రాజమహేంద్రి మహిళ జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల విద్యార్థినిలు అభినందనలు తెలిపారు.ఆదివారం సాయంత్రం అహ్మదాబాద్ వేదికగా జరిగిన టి20 ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో న్యూజిలాండ్ టీం ను ఓడించి టి20 ప్రపంచ కప్పును గెలిచిన భారత క్రికెట్ జట్టుకు రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల విద్యార్థులు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.కే.విశ్వేశ్వర రెడ్డి, ప్రిన్సిపాల్ ఎం. కె. ఎస్. ప్రసాద్ మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సోమవారం మధ్యాహ్నం కళాశాల నుండి ర్యాలీగా బయలుదేరి ప్రపంచ విజేత భారత క్రికెట్ జట్టు, జయహో భారత క్రికెట్ జట్టు అంటూ నినాదాలు చేసుకుంటూ గోకవరం బస్టాండ్ వద్దకు చేరుకొని బస్టాండ్ లో ఉన్న ప్రయాణీలకు, దుకాణ దారులకు స్వీట్లు పంచి సంబరాలు చేసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ భారత క్రికెట్ జట్టు టి20 ప్రపంచ కప్ ను గెలవడం భారతదేశ ప్రజలకు చాలా గొప్ప ఆనందాన్ని ఇచ్చిందని, భారతదేశంలో ప్రజలకు గర్వకారణం అని, ఇప్పటివరకు భారత క్రికెట్ జట్టు మూడు టి20 క్రికెట్ ప్రపంచ కప్ లు గెలుచుకుందని, టి20 లలో అత్యధిక ప్రపంచ కప్ లు గెలుచుకున్న క్రికెట్ జట్టు భారత దేశ క్రికెట్ జట్టు నేనని, భారతదేశంలో యువతను క్రీడల వైపు నడిపించడానికి అనుగుణంగా స్టేడియాలు, వారికి సదుపాయాలు విరివిగా కల్పించవలసిన అవసరం కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని, ఆ విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన స్టేడియాలు నిర్మించి వారికి అత్యాధునిక సదుపాయాలు కల్పించినట్లయితే భారత దేశ యువత క్రీడల వైపు ఆకర్షితులై క్రీడల్లో ఉన్నతంగా రాణించడానికి వీలు ఉంటుందని విశ్వ విజేతలుగా నిలవడానికి కూడా కారణాలు అవుతాయని క్రికెట్ తో పాటు మిగిలిన ఆటలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలని అన్నారు. ప్రిన్సిపాల్ ఎం. కె. ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ వరుసగా టి20 ప్రపంచ క్రికెట్ కప్పును రెండవసారి గెలవడం, మొత్తంగా మూడోసారి గెలవడం భారత ప్రజలకు చాలా ఆనందాన్నిచ్చిందని అన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశం యొక్క గొప్పదనం చాటి చెప్పేలా ప్రపంచకప్ ని గెలిచిన ఆటగాళ్లకు మరియు బీసీసీఐకి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజమహేంద్రి మహిళా కళాశాలలో చదువుతున్న యువ క్రికెటర్ సున్నం భార్గవి లక్ష్మి మాట్లాడుతూ టి20 ప్రపంచ కప్ విజేత అయిన భారత క్రికెట్ జట్టుకు నేతృత్వం వహించిన సూర్య కుమార్ యాదవ్ కి మరియు జట్టు సభ్యులకు అభినందనలు తెలుపుతూ, ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్లో సంజు సాంసంగ్ ఆడిన ఆట తీరు ఎంతో ఆకట్టుకుందని, భూమ్రా బౌలింగ్ అద్భుతంగా ఉందని ఈ ఇద్దరితోనే టి20 క్రికెట్ ప్రపంచ కప్ నెగ్గినట్టు అనిపించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. దంటు వీర వెంకట్రావు, ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ సి.హెచ్. మౌనిక, అధ్యాపకులు వీరలక్ష్మి, ఉమామహేశ్వరి, కీర్తన, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, అధ్యాపకేతర సిబ్బంది చెల్లాయమ్మ, కళ్యాణరాణి, శాంతి, రమాదేవి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

**నేటి సమాజానికి స్ఫూర్తి...**

## రేపటి సమాజానికి వెలుగు మహిళ

**మండపేట ఎంవిఐ లక్ష్మీ శ్రీదేవి, ఆలమూరు ఏజిపి విద్య ప్రసన్న**




**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతి నిర్మాణం, సమగ్రత, సామరస్యత, శాంతి పెంపొందించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని మండపేట ఎంవిఐ ఎన్ లక్ష్మీ శ్రీదేవి, ఆలమూరు ఏజిపి బూసి విద్య ప్రసన్న, బి లక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆలమూరు మండలం చెముడులంక, మడికి నేతాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో వారు మడికి నేతాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆవరణలో "నారి శక్తి మహోత్సవం" పాఠశాల కరస్పాండెంట్ తుమ్మా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని తల్లులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించి వారికి విలువైన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళ ఒక అమ్మగా జన్మనిస్తుందని, భార్యగా బాధ్యతలను మోస్తూదని, ఓ అక్కగా కష్టాల్లో తోడు నిలుస్తుందని, చెల్లిగా స్నేహాన్ని, చిలిపి అల్లర్లను పరిచయం చేస్తుందని, కుతురిగా ప్రేమను పంచుతూ ఇలా ఎన్నో రకాలుగా మహిళలు ఏదో ఒకచోట తమ కర్తవ్యన్ని నిర్వర్తిస్తూనే ఉన్నారని అన్నారు. కనులు తెరిచిన క్షణం నుంచి బంధం కోసం, బాధ్యత కోసం, కుటుంబం కోసం అందర్నీ కనుపాపలా తలచి, ఆత్మీయత పంచి, తనవారి కోసం అహర్నిశలు కష్టించి, వారిని సహించి, వారి భవిష్యత్తు గురించి, తన ఇంటిని నందనవనం చేసేది స్త్రీ మూర్తేనని అన్నారు. అలాగే మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని అన్నాను. మహిళలు స్వయం సమృద్ధి సాధించిన సమాజం అభివృద్ధి చెందుతుంది, మహిళల స్వయం సాధికారిత దిశగా సమాజం పునరంకితం కావాలని, అడ్డంకులను, కష్టాలను, అసమానతలను అధిగమిస్తూ ముందుకు సాగుతున్న మహిళల స్ఫూర్తికి అభినందనలు తెలిపారు. మహిళా సాధికారతయే జాతి సాధికారత. కుటుంబానికి, సమాజానికి, దేశాభివృద్ధికి మహిళల సేవ, త్యాగం, కృషి అభినందనీయ మన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మా లక్ష్మి అరుణ, ప్రధానోపాధ్యాయులు దూలం స్వామి, లంకలపల్లి ఆంజనేయులు, పి వెంకట కృష్ణ, రాజశేఖర్, పోలావతి, పలువురు విద్యార్థిని తల్లులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**స్టాప్, వాష్ అండ్ గో కార్యక్రమం**



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే ధ్యేయంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు స్టాప్, వాష్ అండ్ గో కార్యక్రమాన్ని పోలీసు యంత్రాంగం ముమ్మరంగా నిర్వహిస్తోంది.

**ప్రధాన ఉద్దేశం**

అర్ధరాత్రి మరియు తెల్లవారుజామున వాహనాలు నడిపే డ్రైవర్లు నిద్రమత్తులోకి జారుకోవడం వల్ల జాతీయ మరియు రాష్ట్ర రహదారులపై అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించిన పోలీసు శాఖ, ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

**కార్యక్రమ విశేషాలు**

తనిఖీలుఅర్ధరాత్రి దాటిన తర్వాత హైవేలపై ప్రయాణించే లారీలు, బస్సులు, వ్యాన్లు మరియు కార్లను పోలీసు అధికారులు నిలిపివేస్తున్నారు. ముందస్తు జాగ్రత్త నిద్రమత్తులో ఉన్న డ్రైవర్లను గుర్తించి, వారిని వాహనం దింపి, నీళ్లతో ముఖం కడిగించి ఫేస్ వాష్ వారు పూర్తిగా అప్రమత్తమైన తర్వాతే ప్రయాణానికి అనుమతిస్తున్నారు. అవగాహన వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు తమ క్షేమం మాత్రమే కాకుండా, ఇంటి వద్ద వేచి ఉండే తమ కుటుంబ సభ్యుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రతి ప్రాణం విలువైనదని, డ్రైవర్లు కాసేపు విశ్రాంతి తీసుకోవడం లేదా ముఖం కడుక్కోవడం ద్వారా పెను ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. నిద్రమత్తు వల్ల కలిగే అనర్థాలను నివారించేందుకు ప్రజలు మరియు డ్రైవర్లు పోలీసు వారికి సహకరించాలని వారు కోరారు.



# గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా

**రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్**

**రామచంద్రపురం నియోజకవర్గంలో రూ.2 కోట్లతో గ్రామీణ సంచార వైద్యశాల, 3 కంటైనర్ హెల్త్ క్లినిక్‌లు ప్రారంభం**



**కాజులూరు/రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజల ఆరోగ్య భద్రతకు మరో కీలక అడుగు పడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో ద్రాక్షారామం, కె గంగవరం, కాజులూరు మండలాల్లో ఏర్పాటు చేసిన మూడు కంటైనర్ హాస్పిటల్ క్లినిక్‌లు, ఒక గ్రామీణ సంచార వైద్యశాల (డాక్టర్ ఆన్ వీల్స్) సేవలను మంత్రి సుభాష్, కియా మోటార్స్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టీ హూ ఇన్ కిమ్, సీనియర్ లీగల్ అడ్వైజర్ జింగో యాన్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తాను కలగన్న స్వప్నం నేడు కార్యరూపం దాల్చడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లు, సంచార వైద్యశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్నవారు కేవలం ఒక మిస్డ్ కాల్ ఇస్తే ఎలక్ట్రికల్ ఆటో వారి ఇంటి వద్దకు వెళ్లి రోగులను ఆసుపత్రికి తీసుకువస్తుందని, అక్కడ వైద్యుల పరీక్షలు, మందులు, రక్త పరీక్షలు తక్షణమే పూర్తి చేస్తామని మంత్రి వివరించారు. అధునాతన టెక్నాలజీ అయిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టెతస్కోప్ సహాయంతో గుండె సంబంధిత వ్యాధులను తక్షణమే గుర్తించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ పరీక్షల వివరాలు మొబైల్ యాప్ ద్వారా ముంబై, హైదరాబాద్ నగరాల్లో ఉన్న గుండె నిపుణుల వైద్యులకు వెంటనే చేరి, వారు పరిశీలించి సకాలంలో చికిత్స సూచనలు అందిస్తారని చెప్పారు. కేవలం నామమాత్రపు చార్జీలతో ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లు పనిచేస్తాయని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ సేవల కోసం కియా మోటార్ సంస్థ తమ సిఎస్ఆర్ నిధుల ద్వారా రెండు కోట్లు కేటాయించినందుకు సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కంటైనర్ హెల్త్ క్లినిక్‌లో డాక్టర్‌తో పాటు వైద్య సిబ్బంది ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సేవలు అందిస్తారని చెప్పారు. గత 19 నెలల్లో తన నియోజకవర్గంలో సుమారు 450 మంది గుండెపోటుతో మరణించారని, అలాంటి మరణాలను నివారించడమే లక్ష్యంగా ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించామని మంత్రి పేర్కొన్నారు. సంచార వైద్యశాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు.

**మరో ఐదు కోట్లతో కార్పొరేట్ స్థాయి వైద్యానికి చర్యలు**

మరో ఐదు కోట్ల ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సహకారంతో అన్ని రకాల శస్త్ర చికిత్సలు జరిగేలా కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మాణానికి కృషి జరుగుతుందన్నారు. దీనికి దాతలు కూడా స్థలం ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. త్వరలోనే ఈ ప్రక్రియను కూడా వేగవంతం చేస్తామన్నారు.

**ప్రజలకోసం మంత్రి సుభాష్ చొరవ అభినందనీయం**

కియా సంస్థ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టీ హూఇన్ కిమ్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా మంత్రి సుభాష్ చొరవతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు సంస్థ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించడం సాధ్యమై ప్రాణనష్టాన్ని నివారించవచ్చన్నారు. ప్రజల పట్ల మంత్రి సుభాష్ చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ మంత్రి సుభాష్ మార్గదర్శకత్వంలో తమ ఫౌండేషన్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు వైద్య, సామాజిక సేవలు అందిస్తుందని తెలిపారు. సహారా హెల్త్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ శంకర్ మాట్లాడుతూ ఈ కంటైనర్ క్లినిక్‌లలో అందిస్తున్న ఆధునిక వైద్య సేవల వివరాలను సభలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, కాజులూరు ఎంపీడీవో రాంబాబు, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, గంగవరం సర్పంచ్ కోటి లక్ష్మి నరసమ్మ, డిసి సుబ్రహ్మణ్యం,తడాల లోవరాజు, ఏవో సద్గురు మూర్తి, ఎమ్మార్వో శ్రీనివాస్, డాక్టర్ ఓంకార్, రూరల్ మండల టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, పెంకే సాంబశివరావు, వయిట్ల గజలక్ష్మి, మాజీ ఎంపీపీ యాళ్ల కృష్ణారావు, జనసేన నాయకులు అన్యం రాము, అమలాపురం జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి వసుం వీరబ్రహ్మం, సొసైటీ అధ్యక్షులు యాళ్ల వెంకటరమణ, మండల జనసేన అధ్యక్షులు బొండా వెంకన్న, ఆయా మండలాల కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్‌ని కలిసిన కాజులూరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

**మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపిన మంత్రి సుభాష్ – ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి హామీ**



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** జర్నలిస్టు సోదరుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంలు పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన కాజులూరు మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు సోమవారం మంత్రి సుభాష్, సత్యం లను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాలందించి, శాలువలు కప్పి సన్మానించారు. యూనియన్ నూతన అధ్యక్షుడు చందాల వీరవెంకట సత్యనారాయణ(బాబి)(విశ్వం వాయిస్), గౌరవ అధ్యక్షుడు తాడి వీరవెంకటరెడ్డి(సాక్షి), ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన రాంబాబు(పల్లె జ్యోతి), ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి సత్తిబాబు(ఆంధ్రజ్యోతి), పాలిక వీరబాబు(నిఘావార్త), కోశాధికారి వరదా వెంకటేశ్వరరావు(మనసులో మాట), సంయుక్త కార్యదర్శిలు నల్లమిల్లి బుజ్జి రెడ్డి(సాగర సాక్షి), బొక్కా రాజు(కోస్తా ఎన్కౌంటర్) ఇతర కార్యవర్గ సభ్యులను మంత్రి సుభాష్, సత్యంలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు చందాల బాబి మాట్లాడుతూ కాజులూరు మండలం గొల్లపాలెంలో ప్రారంభ దశలో నిలిచిపోయిన ప్రెస్ క్లబ్ భవనానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు. వెంటనే స్పందించిన మంత్రి సుభాష్, సత్యంలు త్వరలోనే నిధులు కేటాయించి ప్రెస్ క్లబ్ నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిదంగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్ట్ సోదరులకు అండగా నిలుస్తామన్న మంత్రి సుభాష్ వ్యాఖ్యల పట్ల జర్నలిస్ట్ సోదరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గుబ్బల నాగేంద్రకుమార్(సాక్ష్యం), కేజేఎస్ఆర్ ఆంజనేయులు, అనిల్(వార్త), గవర వెంకటరమణ(ప్రభ న్యూస్), సిహెచ్ త్రిమూర్తులు(తూర్పు ఉదయం), గంధం రాంబాబు(నేటి బ్రహ్మాస్త్రం), రామచంద్రపురం ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు కనకరత్నం, కురుపూడి రమేష్, పృద్విరాజ్, గుబ్బల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తమ ఫలితాలు సాధనే**

# ఏపీ ఆదివాసీ జేఏసీ, ఏ.టి.ఏ లక్ష్యం




**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు తెల్లం శేఖర్, కారం రామన్న దొర, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏ.టి.ఏ) మండల నాయకులు చిచ్చడి శేషారావు,సోడే కన్నం రాజు పరీక్ష కిట్టు అందజేశారు.ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ...పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండలం,ఇందుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల పదో తరగతి చదువుతున్న 18 మంది విద్యార్థులకు పరీక్ష కిట్టు అందజేశామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ మాట్లాడుతూ...పదో తరగతి విద్యార్థులు దేవీపట్నం మండలాన్ని రాష్ట్రస్థాయిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఏ.టి.ఏ)మండల నాయకులు చిచ్చడి శేషరావు,సోడే కన్నం రాజు మాట్లాడుతూ...విద్యార్థులు మీ యొక్క సమయాన్ని సద్వినియోగం చేసుకొని పాఠశాలకు మరియు మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.వెంకటేశ్వరరావు(శ్రీనివాస్), కె.కృష్ణారెడ్డి, చవలం సత్యనారాయణ దొర, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అలసత్వం వద్దు : కమిషనర్ టీవీ రంగారావు




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పురపాలక సంఘంలోని వార్డుల పరిధిలో గల ప్రజసమస్యలను సమయపాలన లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా పనితీరును మెరుగుపరుచుకోవాలని వివిధ విభాగాల పుర అధికారులకు కమీషనర్ టీవీ రంగారావు సూచించారు.మండపేట పురపాలకసంఘ కార్యాలయంలో సోమవారం కమీషనర్ టి.వి.రంగారావు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల శాఖాధిపతులు స్వర్ణ వార్డు శానిటేషన్ ఎన్విరాన్ మెంట్ సెక్రటరీలకు, ఎమినిటీస్ సెక్రటరీలకు వార్డు ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం 6:00 గంటల నుండి క్షేత్ర స్థాయిలో వార్డులలో అందుబాటులో ఉండి ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికులచే డోర్ టు డోర్ కలెక్షన్ తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి వీధులలో చెత్త చెదారాలు లేకుండా డ్రైన్ లను శుభ్రం చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి స్వచ్ఛ సర్వేక్షన్ 2026 పోర్టల్ లో ఆయా ఫోటోలు వెంటనే అప్లోడ్ చేయాలన్నారు.గొల్లపుంతలోని టిడ్కో గృహప్రవేశాలు ఉగాదిలోగా జరగాలని ఆదేశించారు.పట్టణ పరిధిలో అక్రమ కట్టడాలను గుర్తించి, రోడ్డు మార్జిన్ లో ఆక్రమణలు గుర్తింపు, అనధికార ఫ్లెక్సీలు తొలగింపు మొదలగు విధులకు సంబంధించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆస్తి పన్నులు వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారు.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాస్, రెవిన్యూ ఆఫీసర్ మాచిరాజు రవి , శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కె.రమ్య, స్వర్ణ వార్డు మేనేజర్ దంటు శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్లు పవన్ కుమార్, అనూష సంబంధిత స్వర్ణ వార్డు సెక్రటరీలు పాల్గొన్నారు.

# మాతృశ్రీ పోలేరమ్మను దర్శించుకున్న నీరుకొండ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** గాదరాడ గ్రామదేవత మాతృశ్రీ పోలే రమ్మ తల్లిని భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయ కులు నీరుకొండ వీరన్న చౌదరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత నాలుగు రోజుల నుండి గాదరాడ గ్రామ దేవత పోలేరమ్మ జాతరను గ్రామస్తులు, ఆలయ కమిటీసభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం నీరుకొండ పోలేరమ్మని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీసభ్యులు నీరుకొండకు ఘన స్వాగతం పలుకుతూ దర్శనం అనంతరం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేత కోటిపల్లి కృష్ణ పుట్టిన రోజు వేడుకలు




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి, విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు, మండపేట శ్రీ కామాక్షి వడ్రంగి యువజన సంఘం మాజీ అధ్యక్షులు, కోటిపల్లి కృష్ణమాచార్యులు కృష్ణ పుట్టినరోజు వేడుకలు మండపేట ఆదర్శ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిరుపేదలు, వృద్ధులు, వికలాంగులకు మిత్రులతో కలిసి కృష్ణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏటా తన పుట్టిన రోజు వేడుకలు మిత్రులతో కలిసి నిరుపేదల సమక్షంలో నిర్వహించుకోవడం తనకెంతో సంతోషకరమని పేర్కొన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని, అటువంటి అన్నదానాన్ని ఆదర్శ హెల్పింగ్ సేవా సంస్థ ద్వారా ప్రతిరోజు ఇక్కడ నిరుపేదలకు నిర్వహిస్తున్న కొల్లి విశ్వనాథం అభినందనీయులని కృష్ణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండపేట ప్రెస్ క్లబ్ కార్యదర్శి దార్ల అయ్యప్ప స్వామి, తమ్మా జగదీష్, యండమూరి నాగేశ్వరరావు, సుమన్, వైభవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు పౌర సత్కారం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్జనలో నిత్యం రాణిస్తున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు పౌర సత్కారం చేసి అభినందించిన విషయం ఇది. ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు, వారి ఇంటర్మీడియట్ వరకూ చదువును కొనసాగించడానికి ఆర్థిక సహాయం అందించేందుకు 8 వ తరగతి విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ అర్హతా పోటీ పరీక్షలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల నుంచి జి.హర్షిణి, బి.ఉదయ దీపిక, సిహెచ్. దుర్గా శ్రీనిధి ప్రసన్న, పి.పవన్ సత్య వినయ్, సిహెచ్. దేవేంద్ర నాగ చరణ్, బి. రాబిన్ అవినాష్ ఎంపిక అయ్యారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వీరికి నెలకు రూ. 1,000ల చొప్పున సంవత్సరానికి రూ.12,000 లు ఉపకార వేతనంగా 9 నుండి 12వ తరగతి వరకూ లభిస్తుంది. ఈ అరుదైన ఘనతను సొంతం చేసుకున్న ఆరుగురు విజేతలకు శాలువాలను కప్పి పాఠశాలలో సోమవారం ఘనంగా సన్మానించారు. వీరికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ పూర్వ ప్రచార కార్యదర్శి పర్వత సురేష్ పాఠశాల యాజమాన్యం తరపున బహూకరించారు. అంతే కాకుండా ఈ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 12,000 ల నగదును బహుమతిగా సురేష్ ఇచ్చారు. ఈ సందర్భంగా పర్వత సురేష్ మాట్లాడుతూ... ఇలాంటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తన తరపున, గ్రామం తరపున ఇలాంటి మరిన్ని ప్రోత్సాహకాలను భవిష్యత్తు కాలంలో ఎన్నో అందిస్తామని, విద్యార్థులు అందరూ మంచి ప్రతిభ కనబరచాలని సూచించారు. విద్యార్థులు ఈ పరీక్షలో ప్రతిభ కనబరచ డానికి ప్రధాన పాత్ర వహించిన ఉపాధ్యాయులు ఎం.నాగమణి, ఎం.శోభారాణి, కె.ప్రజ్ఞ, ఎం.సింహాద్రి, జి.శాంతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏ.వీరరాజును పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లితండ్రులు అభినందించారు.

**రాష్ట్ర భీమ్ ఆర్మీ ప్రధాన కార్యదర్శి పిల్లి శివకుమార్ చేతుల మీదుగా**

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడలో పాత బస్టాండ్ దగ్గరలో గల ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మనం దేశ మహిళల కోసం భారత రాజ్యాంగ నిర్మాత , ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మహిళల కోసం చేసిన పోరాటాలకు గుర్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి దళిత నాయకులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ రాష్ట్ర భీమ్ ఆర్మీ పార్టీ ప్రధాన కార్యదర్శి పిల్లి శివకుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అలాగే అంబేద్కర్ గారు విగ్రహంతో పాటు కీ॥ శే ॥ లు యూ.పీ.రాఘవేంద్ర రావు ఐ.ఏ.ఎస్ విగ్రహం ఆవిష్కరించడం జరిగింది. పిల్లి శివకుమార్ మాట్లాడుతూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఆయన స్త్రీ అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని, స్త్రీలకు ప్రతి రంగంలో ప్రత్యేకమైనటువంటి ప్రాముఖ్యతను కల్పించారని, రాజకీయ రంగాలలో కూడా స్త్రీలను ఎన్నుకున్న హక్కును కల్పించారని , ఆయన మహిళల కోసం చేసిన సేవకు గుర్తుగా మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మీకందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములు తెలుపరు. ఈ కార్యక్రమములో కాకినాడ మున్సిపాల్ కమీషనర్ ఎన్. వి.వి.సత్య నారాయణ , సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.ఎస్ శోభారాణి, ఆల్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మల్లేశ్వర రావు, ఆల్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు సవరపు చిన పాపారావు, జిల్లా కార్యదర్శి ఖండవల్లి చంద్ర శేఖర్ ,జిల్లా కార్యవర్గం కాకినాడ టౌన్ అధ్యక్షులు ముక్కే రామకృష్ణ జిల్లాలో గల అన్ని తాలూకా అధ్యక్ష కార్యదర్శిలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు మానుపాటి వరలక్ష్మీ మరియు నాల్గవ తరగతి ఉద్యోగులు ఈ కార్యక్రమమునకు హాజరయ్యారు.

**కరప గవర్నమెంట్ హాస్పిటల్‌లో**

# గర్భిణీ స్త్రీలకు పళ్ళు, డ్రై ఫ్రూట్స్ అందజేత



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ కరప మండలం కరప గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 9వ తారీఖున ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తారు. కరప గ్రామ మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు ఆధ్వర్యంలో శ్రీ ఆదిత్య ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ మెడికల్ ప్రాక్టీషనర్ శేఖర్ గర్భిణీ స్త్రీల కొరకు పళ్ళు డ్రై ఫ్రూట్స్ సమకూర్చారు. కరప పీహెచ్సీ డాక్టర్ ఏంజలీనా గర్భిణీ స్త్రీలకు తగిన సూచనలు చేశారు. కరప గ్రామ మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు కరప శ్రీ ఆదిత్య ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ మెడికల్ ప్రాక్టీషనర్ శేఖర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరప పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా. ఏంజెలిన్ గారు, డిపిహెచ్ఎన్ గారు, పీఎం ఎస్ఎంఏ నరేష్ గారు, హెచ్ ఎస్ రాజగోపాలరావు, పి హెచ్ ఎం సత్యనారాయణ, ఉయ్యూరి నాగకృష్ణ , మంచాల శ్రీనివాస్, పేపకాయల తణుకుల రాజు, తదితరులు పాల్గొన్నారు.


# శంఖవరం త్రాగు నీటి సమస్యల్ని శాశ్వతంగా పరిష్కరించాలి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శంఖవరం గ్రామంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెల నుండి జూన్ నెల వరకు శంఖవరం గ్రామంలో తీవ్రమైన త్రాగునీటి కొరత సమస్య ఏర్పడుతోంది. వేసవి కాలంలో త్రాగునీటి సమస్య ఆనవాయితీగా మారింది. శంఖవరం గ్రామంలో భూగర్భ జలాలు సక్రమంగా ఉన్నప్పటికీ ఏటేటా త్రాగునీటి సమస్య ఏర్పడడం చాలా విడ్డూరంగా ఉంది. 1970 సంవత్సరానికి ముందు శంఖవరం గ్రామంలో భూగర్భ జలాలు అందుబాటులో ఉండేవి కాదు. తర్వాత శంఖవరానికి ఎగువన ఉన్న అచ్చంపేట, గొంధికొత్తపల్లి గ్రామాల మీదుగా ఏలేరు రిజర్వాయరు కాల్వ నిత్యం ప్రవహించడం వల్ల శంఖవరంలో భూగర్భ జలాలు పుష్కలంగా ఉన్నప్పటికీ కూడా శంఖవరం గ్రామ పంచాయతి అధికారుల నిర్లక్ష్యం వైఖరి కారణంగా త్రాగు నీటి కొరతను శాశ్వత సమస్యగానే మార్చుతున్నారు. ప్రతీ ఏటా ఫిబ్రవరి నెలలో బోరు బావుల మోటర్లు కాలిపోవడం, పైపు లైన్లు పగిలి పోవడం, వాల్వుల మరమ్మతుల పేరుతో జల జీవన్ మిషన్ నిధులు, 14, 15 ఆర్థిక సంఘం నిధులు, పంచాయతీ సాధారణ నిధులను ఖర్చుచేసినట్టు చూపిస్తూన్నా కూడా సామాన్య ప్రజలకు రోజూ త్రాగు నీటిని సక్రమంగా సరఫరా చేయడం లేదు. దీనికి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ గ్రామపంచాయతీ అధికారులు, గ్రామీణ రక్షిత తాగునీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారుల అవగాహనా లోపమే కారణం. ఈ నేపథ్యంలో శంఖవరంలో తాగు నీటి సరఫరా వ్యవస్థలోని శాశ్వత సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించాలని కోరుతూ శంఖవరం ఎంపీడీవో గుత్తికొండ కిషోర్, తాహసిల్దార్ అల్లాడి తాతారావు, గ్రామీణ రక్షిత తాగునీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులకు శంఖవరం సామాజిక సేవాకర్త మేకల కృష్ణ సోమవారం లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

# నేటి నుంచి 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ సరఫరా

**మాచవరం పీహెచ్‌సీలో వ్యాక్సినేషన్ ప్రారంభానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన వైద్యాధికారి**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** గర్భముఖ ద్వారపు క్యాన్సర్ నివారణకు సంబంధించి 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రక్రియను ప్రభుత్వం ఉచితంగా నిర్వహించనున్న నేపథ్యంలో, మంగళవారం నుండి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోనూ ప్రారంభించనున్నారని ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించినట్లు రాయవరం మండలం, మాచవరం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కోరంగి మణికంఠ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పీహెచ్‌సీ పరిధిలో 14 సంవత్సరాలు వయస్సు కలిగి 15వ పుట్టిన రోజు జరుపుకోని బాలికలు ఈ వ్యాక్సిన్‌కు అర్హులని తెలిపారు. 2011 సంవత్సరం మార్చి నుండి 2012 ఫిబ్రవరి మధ్య జన్మించిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని పిలుపునిచ్చారు. అర్హత ఉన్న బాలికలు తమ తల్లిదండ్రులతో కలిసి ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వ్యాక్సిన్ పొందాలని వైద్యాధికారి సూచించారు. గర్భముఖ ద్వారపు క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత కాలం వరకు ప్రతిరోజు నిర్దేశించిన సంఖ్యలో వాక్సినేషన్ జరుగుతుందన్నారు. ఈ వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభానికి గాను ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను రాయవరం పిహెచ్సి వైద్యాధికారి అనిరుద్, ద్వారపూడి పిహెచ్సి వైద్యాధికారి రమ్య లతో కలిసి మాచవరం ఆహ్వానించినట్లు సోమవారం తెలిపారు. అర్హత కలిగిన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# 47వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక 47వ డివిజన్లోని పద్మశాలి పేట, సిద్ధార్థ నగర్లో రూ. 16.40 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 47వ డివిజన్‌లో ప్రస్తుతం సుమారు 17 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులతో కలిపి మొత్తం రూ. 32 లక్షల అభివృద్ధి పనులు పూర్తి చేశాం, ప్రారంభించామని వివరించారు.

**అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు**

అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు వేస్తున్నామన్నారు. ఇక్కడి అర్బన్ హెల్త్ సెంటర్‌ను పూర్తిగా అభివృద్ధి చేశామని వైద్యావసరాలు కోసం గతంలో రోజుకు 10-15 మంది మాత్రమే వచ్చేవారని, ఇప్పుడు 100 మంది వస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధని, వైద్యం, అభివృద్ధికి ఇచ్చిన ప్రాధాన్యత అని పేర్కొన్నారు.

**మరిన్ని పనులు... పుష్కరాలకు**

ఈ వార్డులో ఇంకా రూ.2.21 కోట్లతో ముఖ్య రోడ్లు, డ్రైనేజ్ పనులు పూర్తి చేసే బాధ్యత తీసుకున్నామన్నారు. పుష్కరాల నాటికి సదరు పనులు పూర్తి చేస్తామన్నారు. సిద్ధార్థ నగర్‌లో సారా వల్ల ప్రాణ నష్టాలు జరిగి గాయని ఆడవారి పుస్తెలు తెగిన పరిస్థితులు చూశామని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రలోభాలు, ఒత్తిళ్లను పక్కనపెట్టి సారాను సంపూర్ణంగా నిషేధించామన్నారు. ఈ ప్రాంతంలో సారాను అరికట్టేందుకు ఉక్కుపాదం మోపామన్నారు.

**అల్లరి మూకలకు హెచ్చరిక**

ఈ ప్రాంతంలో అల్లరి మూకల బెడద చాలా ఎక్కువగా ఉంటుందని, వారు సమస్యలు సృష్టిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో సాగినట్టు ఈ కూటమి ప్రభుత్వంలో సాగదని అన్నీ విడిచిపెట్టి జాగ్రత్తగా ఉండాలని సిద్ధార్థ నగర్, టీవీ రోడ్డు దగ్గర ఉన్న అల్లరి మూకలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హెచ్చరించారు. కూటమి నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో విజయాన్ని సాధిద్దాం

## వైకాపా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో సాయి బాబా గుడి వద్ద వైకాపా నాయకుడు పిండి రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ కమిటీ సభకు ముఖ్యఅతిథిగా రాజానగరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా హాజరై కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా విలేకరులకు రాజా తెలియజేస్తూ రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి పార్టీ గ్రామ కమిటీల నిర్మాణంలో తప్పనిసరిగా ప్రతి ఒక్క సామాన్య కార్యకర్తను భాగస్వామ్యం చేసి జగన్ ఆదేశాల మేరకు నాయకులు ముందుకు సాగుతారని అన్నారు. పార్టీ పట్ల విధేయత,నిబద్ధత కలిగి ఉన్న వారిని మాత్రమే కమిటీల్లో నాయకులుగా నియమిస్తున్నారని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయపథంలో పార్టీని నడిపించే దిశగా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అందుకు ప్రతి గ్రామంలో అన్ని సామాజిక వర్గాల నుండి ఇప్పటికే ఆయా నాయకుల కమిటీలను నియమించడం జరిగిందని అన్నారు. వైకాపా పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామ కమిటీలు బాధ్యతలు తీసుకుంటున్నాయని ఏ సామాజిక వర్గంలో ఎవరికి ఏ చిన్న కష్టం వచ్చినా కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. నేటి కూటమి ప్రభుత్వ అధిష్టాన నాయకులు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేదని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి కూటమి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు ఇస్తానని చెప్పిన నేటి ప్రభుత్వం హామీని నిలబెట్టుకోలేకపోయిందని అన్నారు. నూతన కమిటీల్లో ఉన్నవారికి ఐడి కార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఐడి కార్డ్ ఉన్న ప్రతి కార్యకర్తను వైకాపా కుటుంబ సభ్యుడిగా పార్టీ భావిస్తుందని గ్రామ కమిటీల్లో అన్ని సామాజిక వర్గాలకు పార్టీ అవకాశం కల్పించిందని సంఖ్యాబలం ఆధారంగా ఆయా సామాజిక వర్గాలకు ప్రాధాన్యతతో పాటుగా సీనియారిటీతోపాటు యువతకు తగిన ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని అన్నారు. కమిటీలు పూర్తయిన జాబితాలను జగన్ మోహన్ రెడ్డి దృష్టిలో పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంటా శ్రీను, కో కన్వీనర్ కరుటూరి హరిబాబు,ఎంపీపీ గుర్రాల జోత్స్న,వైస్ ఎంపీపీ సత్యం మదన్మోహన్,పిచ్చుకుల విజయ్,చల్లమళ్ళ సుజీరాజు,పెందుర్తి దేవదాసు,పైడి రాజు, ముదునూరి రామకృష్ణరాజు,తదితర వైకాపా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు సినీనటుడు మంచు మోహన్ బాబు

## భారతదేశానికి ఉత్తమ విద్యార్థులను అందించాలని లక్ష్యంతో విద్యాసంస్థ ఏర్పాటు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రమశిక్షణకు మారుపేరు ప్రముఖ సినీనటులు పద్మశ్రీ మంచు మోహన్ బాబు అని బీసీ సంఘ రాష్ట్ర నాయకులు, అఖిల గాండ్ల తెలుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్రీయ తెలిక్ సాహు రాథోడ్ మహాసభ (న్యూఢిల్లీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పెబ్బిలి రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజమండ్రి విచ్చేసి ఆయన మీడియాతో మాట్లాడుతూ పద్మశ్రీ మంచు మోహన్ బాబు క్రమశిక్షణకు, ముక్కుసూటి తనానికి మారుపేరని అన్నారు. ఆయన ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన తండ్రి ఉపాధ్యాయ వృత్తి చేయడంతో ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న గౌరవంతో తిరుపతిలో విద్యాసంస్థ స్థాపించారని తెలిపారు. గత కొంతకాలంగా మంచు మోహన్ బాబు ఏర్పాటు చేసిన విద్యాసంస్థలపై కొందరు వ్యక్తులు బురదజల్లి, బ్లాక్ మెయిలింగ్ పాల్పడుతున్నారని ఆరోపించారు. వారు చేస్తున్న ఆరోపణలు తీవ్రంగా ఖండించారు. రూ 5 రూపాయలకు వేషాలు వేసుకుని క్రింద స్థాయి నుంచి హీరోగా, విలన్ గా, కమెడియన్ గా , దర్శకుడుగా, నిర్మాతగా, రాజకీయ నాయకుడిగా అనేక రంగాలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. ఎందరికో స్ఫూర్తినిచ్చే ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మంచు మోహన్ బాబుతో తనకు 36 సంవత్సరాల అనుబంధం ఉందని వివరించారు. ఆయనకు డబ్బు కావాలంటే స్టూడియోలు, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడి పెడితేనే కోట్లాది రూపాయల సంపాదించగలరని, అయితే ఒక ఆదర్శం కోసం, విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని లక్ష్యంతో విద్యాసంస్థలు ఏర్పాటు చేశారని అన్నారు.

**సాయిబాబా భక్తులకు ఆలయ నిర్మాణం**

తిరుపతి వచ్చిన భక్తులు సాయిబాబాను దర్శించుకునే విధంగా మోహన్ బాబు విద్యాసంస్థల ప్రక్కనే సాయిబాబా ఆలయం నిర్మించారని తెలిపారు. సినిమాలు లేకపోయినప్పటికీ క్రమశిక్షణతో తెల్లవారుజామున 3.30 గంటలకు నిద్ర లేచి తన కార్యక్రమాలు మొదలు పెడతారని తెలిపారు. విద్యాసంస్థలు ఏర్పాటు చేసి వేలాది మందికి అన్నం పెడుతున్న మంచు మోహన్ బాబు కు అందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# ఎంపీడీవో ఆఫీసు నందు డాక్టర్ చైతన్యకు ఘన సన్మానం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎవికె చైతన్య ఉన్నత చదువుల (పోస్ట్ గ్రాడ్యుయేషన్)కోసం వెళుతున్న సందర్భంగా సీతానగరం ఎంపీడీవో ఆఫీసు నందు మండలంలోని అధికారులు,ప్రజా ప్రతినిధులు డాక్టర్ చైతన్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలందరూ డాక్టర్ చైతన్య సీతానగరం మండలంలో ఆరు సంవత్సరాల సుదీర్ఘకాలం అంకిత సేవాభావంతో ప్రజలకు అందించిన ఎనలేని వైద్య సేవలను కొనియాడారు. తనకు ఇంతటి ఘన సన్మానం చేసినందుకు డాక్టర్ చైతన్య అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

### సీతానగరం పి.హెచ్.సి.లో

# నేడు హెచ్.పి.వి వాక్సినేషన్ కార్యక్రమం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె. వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు సీతానగరం మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నేడు 14 సం, నుండి 15సం, వయస్సు గల బాలికలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా హెచ్‌పివి వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించబడుతుందని పిహెచ్సి వైద్యులు ఎ.వి. కె.చైతన్య తెలియజేశారు. డాక్టర్ చైతన్య మాట్లాడుతూ 14సం,ల నుండి 15సం లోపు వయస్సు గల బాలికలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో వారి సమ్మతితో ఈ వ్యాక్సినేషన్ ఇవ్వబడుతుందని ఇందుకుగాను బాలిక ఆధార్ కార్డు ఆధార్ లింక్ మొబైల్ సమ్మతి పత్రము తప్పనిసరిగా వెంట తీసుకు రావలెను ఈ వ్యాక్సిన్ ఒక్కసారి తీసుకుంటే సరిపోతుందని వ్యాక్సిన్ లబ్ధిదారులు వారికి సంబంధించిన గ్రామములో గల ఏఎన్ఎం తో ముందుగా పేరు నమోదు చేయించుకోవాలని, ఎండలు పెరిగిన దృష్ట్యా వ్యాక్సినేషన్ కోసం సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం ఒంటిగంటలోపు సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు రావాలని తెలియజేశారు.

# చెరువులలోని మట్టిని రైతులు సద్వినియోగం చేసుకోండి : బత్తుల

## 2.0 పనులు వేగవంతం - నరసన్న ఆలయాన్ని టీటీడీ దత్తతకు చర్యలు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గంలోని ఆయకట్టు చెరువులలోని మట్టిని రైతులు తమ పొలాలు, స్థలాలు మెరక చేసుకోవడానికి యదేచ్ఛగా ఉపయోగించుకోవచ్చునని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. సోమవారం కోరుకొండ జనసేనపార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలోని ఆయకట్టు చెరువులకు పూడికతీతల పనులు వేగంగా జరుగుతున్నాయని చెరువుల్లో మట్టిని రైతులు, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజకీయ,అధికార ఒత్తులు వస్తే తనకు తెలియపరచాలన్నారు. రాజానగరం నియోజకవర్గంలో 67 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ పనులు ఇటువంటి ఆర్భాటం లేకుండా ఒక నెలలో పూర్తి చేస్తామన్నారు. త్వరలో నియోజకవర్గానికి త్రాగునీటి ఇబ్బంది లేకుండా 198 కోట్లతో గోదావరి జలాలను అందిస్తామన్నారు. కోరుకొండ ప్రజల దీర్ఘకాలిక సమస్య నరసన్న దేవాలయం భూములు, ఇళ్ల స్థలలు 22(a) ఒక మాసం రోజుల్లోనే మోక్షం కల్పిస్తామన్నారు. కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని, తిరుమల తిరుపతి దేవస్థానం దత్త తీసుకోవడానికి సుముఖంగా ఉందని తెలిపారు.

### బొడ్డు చేతుల మీదుగా

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలం పశ్చిమగోనగూడెం గ్రామానికి చెందిన నక్కల పెంటయ్య ఇటీవల అస్వస్థతకు గురి అయ్యారు. సోమవారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 34వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కంటే నాగ కేశవరావు, తెలగంశెట్టి శ్రీనివాస్, దూది కాంతారావు, రొంగల శ్రీనివాస్, నక్కల నరేష్, మాదబోయిన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### పెంచిన గ్యాస్ ధరలను

# కేంద్రం వెనక్కి తీసుకోవాలి

### - సిపిఎం రాజమండ్రిలో నిరసన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం రాజమండ్రి శ్యామల సెంటర్లో నిరసన తెలిపారు. పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు నశించాలని, యుద్ధము వద్దు, శాంతి కావాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ తూర్పు గోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి టి. అరుణ్ మాట్లాడుతూ గ్యాస్ ధరల పెంపుపై జనాగ్రహం పెరుగుతున్న దని వంటగ్యాస్ సిలిండర్‌పై రూ.60, వాణిజ్య సిలిండర్‌పై రూ.115 పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు, రష్యా నుంచి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు వంటి అంతర్జాతీయ పరిస్థితులను ఎదుర్కొనే విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ఆ భారాన్ని ఇప్పుడు ప్రజలపై మోపడం అన్యాయమని అన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు పెరిగి సామాన్యులు ఇబ్బందులు పడుతున్న సమయంలో వంట గ్యాస్ ధర పెంపు మరింత భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకపక్క దేశంలో ఆయిల్, గ్యాస్ నిల్వలకు కొదవ లేదంటున్నారని, అలాంటప్పుడు గ్యాస్ ధరలు పెంచాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎస్.ఎస్.మూర్తి, బి.పవన్, టి.తులసి, ఐ.సుబ్రహ్మణ్యం, బి.పూర్ణిమ రాజు, జీ.తాతారావు, పడాల రామకృష్ణ, ప్రకాష్, వి.రాంబాబు, ఎన్.రాజా, భాస్కర్,ఎస్. వెంకటేశ్వరరావు, పేరయ్య లింగం, సోమేశ్వరావు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

### వైసిపి యువజన విభాగం

# జిల్లా ఉపాధ్యక్షులుగా అబ్బిరెడ్డి వీర్రాజు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మండలం కేశవరంకు చెందిన అబ్బిరెడ్డి వీర్రాజు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైసిపి పార్టీ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ సందర్భంగా అబ్బిరెడ్డి వీర్రాజు మాట్లాడుతూ తనని నియమించినమాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు , వైయస్అర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా , వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. ఆయనను పలువురు అభినందించారు.

# కార్మికనేత ఎంవిజివి ప్రసాద్‌కు యూనియన్ ఘన నివాళి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సోమవారం ఉదయం గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎంవిజివి ప్రసాద్ అకాల మరణాన్ని చింతిస్తూ.. గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ కమిటీ మెంబర్స్ ఘన నివాళి అర్పించారు.పెద్దలు మాట్లాడుతూ ప్రసాద్ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ.. కుటుంబానికి ఓదార్పు కలగాలని, ఎట్టి పరిస్థితుల్లో వారి కుటుంబానికి ఆదుకుంటాము అని ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఆసపు శ్రీనివాస్ బుజ్జి, జాయింట్ సెక్రెటరీ గోవాడ కొండబాబు, కోశాధికారి సారవకోట లక్ష్మణరావు, కోశాధికారి టి సుదర్శన్ షణ్ముఖం, స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఆముదాలపల్లి కామేశ్వరరావు, యూనియన్ కన్వీనర్ గొలగని విజయభాస్కర్, కమిటీ చైర్మన్ పాలపర్తి అప్పారావు, కమిటీ మెంబర్స్ ఊర్ల శ్రీరాములు, గడ్డం ప్రసన్నకుమార్, పోలిపల్లి విజయ కుమార్ ,దల్లి నాగబాబు, ఎలక్ట్రికల్ సోదరులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. కార్మికులు,శ్రేయభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### ధైర్యానికి హ్యాట్సాఫ్!

# యాక్షన్ సీన్స్ ఏంటి..

**విమానాన్ని నడిపే ధైర్యమూ ఉందంటున్న గ్లోబల్ స్టార్**

ఆమె ఒక మిస్ వరల్డ్.. బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు జైత్రయాత్ర చేసిన స్టార్ హీరోయిన్.. ఒక బిజినెస్ ఉమెన్.. సామాజిక కార్యకర్త. ఇన్ని ముఖచిత్రాలు ఉన్న ప్రియాంక చోప్రాలో మరో సాహసోపేతమైన కోణం కూడా ఉందని చాలా మందికి తెలీదు. మీకు తెలుసా? వెండితెరపై యాక్షన్ సీక్వెన్స్‌లలో అదరగొట్టడమే కాదు, నిజజీవితంలో కూడా ఆకాశంలో విమానాన్ని నడిపే శిక్షణ పొందిన ధీశాలి ఆమె. విమానం కాక్‌పిట్‌లో కూర్చుని కంట్రోల్స్ చేపట్టిన ప్రియాంక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయినప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు.

**ఆకాశమే హద్దుగా..**


ప్రియాంక చోప్రాకు చిన్నప్పటి నుంచే విభిన్నమైన పనులు చేయడమంటే చాలా ఇష్టం. ఆమె తల్లి డాక్టర్ మధు చోప్రా స్వయంగా లైసెన్స్‌డ్ పైలట్ కావడం ప్రియాంకపై గొప్ప ప్రభావాన్ని చూపింది. తన తల్లి స్ఫూర్తితోనే ప్రియాంక కూడా విమానాన్ని నడపడం నేర్చుకోవాలని నిర్ణయించుకున్నారు. గతంలో తన సినిమా చిత్రీకరణ సమయాల్లో లేదా విదేశీ ప్రయాణాల్లో ఉన్నప్పుడు ఆమె విమానయాన శిక్షణ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ప్రియాంక చోప్రా విమానం నడుపుతున్న వీడియోలు మరియు ఫోటోలు చూసిన నెటిజన్లు ఆమె మల్టీ టాలెంటెడ్ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. విమానాన్ని నడపడం అనేది కేవలం ఒక హాబీ కాదు, దానికి ఎంతో ఏకాగ్రత మరియు గుండె ధైర్యం కావాలి. "మనం ఏ రంగంలో ఉన్నా సరే, కొత్త విషయాలు నేర్చుకోవడంలో వెనకాడకూడదు" అనే తన సిద్ధాంతాన్ని ప్రియాంక ఈ సాహసంతో నిరూపించారు. ప్రియాంక తండ్రి డాక్టర్ అశోక్ చోప్రా మరియు తల్లి మధు చోప్రా ఇద్దరూ ఆర్మీ డాక్టర్లే కావడం వల్ల ఆమెలో క్రమశిక్షణ, సాహసం పుట్టుకతోనే వచ్చాయి. తల్లి పైలట్ కావడం, తండ్రి దేశానికి సేవ చేయడం ఆమెను ఒక ధైర్యవంతురాలిగా తీర్చిదిద్దాయి. హాలీవుడ్ సిరీస్ 'క్వాంటికో'లో ఆమె చేసిన యాక్షన్ సీన్ల వెనుక కూడా ఈ రియల్ లైఫ్ సాహసాలే స్ఫూర్తిగా నిలిచాయి. "కేవలం ఒక నటిగా మాత్రమే కాకుండా, నాలోని అన్ని కోణాలను ఆవిష్కరించుకోవడమే నాకు ఇష్టం" అని ప్రియాంక తరచుగా చెబుతుంటారు. ఆకాశంలో విమానం నడపడం ద్వారా ఆమె మరోసారి నిరూపించారు. మహిళలకు అసాధ్యమనేది ఏదీ లేదని! ప్రియాంక చోప్రా కేవలం తెరపైనే కాదు, నిజజీవితంలో కూడా ఆమె ఒక స్ఫూర్తి.

# స్టార్ హీరోయిన్ చెల్లెలు..

సినీ వాయిస్ CINEMA

## కట్ చేస్తే నాలుగు సినిమాలకే కనిపించకుండా పోయింది


చిత్ర పరిశ్రమలో చాలా మంది వారసులు ఎంట్రీ ఇచ్చారు. అలాగే కొంతమంది హీరోల బంధువులు, హీరోయిన్స్ సిస్టర్స్ తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. వారిలో పైన కనిపిస్తున్న నటి ఒకరు. ఆమె ఎవరో గుర్తుపట్టారా.? ఆమె ఓ స్టార్ హీరోయిన్ చెల్లెలు. తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. చిత్ర పరిశ్రమలో చాలా మంది వారసులు ఎంట్రీ ఇచ్చారు. అలాగే కొంతమంది హీరోల బంధువులు, హీరోయిన్స్ సిస్టర్స్ తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. వారిలో పైన కనిపిస్తున్న నటి ఒకరు. ఆమె ఎవరో గుర్తుపట్టారా.? ఆమె ఓ స్టార్ హీరోయిన్ చెల్లెలు. తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. పై ఫొటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో కనిపెట్టారా.? తక్కువ సినిమాలతోనే మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఆ అమ్మడు. కెరీర్ పీక్ లో ఉండగానే పెళ్లి చేసుకొని సినిమాలకు దూరం అయ్యింది. దాంతో ఆమె ఫ్యాన్స్ తెగ ఫీల్ అయ్యేరు. ఆమె అక్క ఇప్పుడు సినిమాల్లో రాణిస్తుంది. ఆమె మరెవరో కాదు. అందాల భామ నిషా అగర్వాల్..ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్‌కు చెల్లెలు. నిషా తన సినీ ప్రస్థానాన్ని 2010లో తెలుగు చిత్రం ఏమైంది ఈవేళతో ప్రారంభించింది. వరుణ్ సందేశ్ హీరోగా నటించిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ చిత్రంలో ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత వరుసగా సోలో, మలయాళంలో ఓ సినిమా, ఇష్టం వంటి చిత్రాలలో నటించింది. తెలుగులో సుకుమారుడు, డీకే బోస్, కపిన్ బాబు వంటి సినిమాలు కొన్ని ఆమెకు మంచి గుర్తింపు తెచ్చాయి. కానీ ఆతర్వాత తెలుగులో సినిమాలు చేయలేదు ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత కెరీర్ పీక్‌లో ఉండగానే వివాహం చేసుకుంది ఈ అందాల తార. అక్క కాజల్ కంటే ముందే పెళ్లి చేసుకుంది. ఇక తల్లిగా బాధ్యతల తర్వాత ఆమె నటనకు పూర్తిగా దూరమైంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది రెగ్యులర్‌గా ఫొటోలో షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది.



క్రీడా వాయిస్

# అలాంటోడు జట్టులో ఒక్కడుంటే చాలు..

## ఎన్ని ప్రపంచకప్‌లైనా గెలవచ్చు..



టీ20 ప్రపంచకప్ 2026లో న్యూజిలాండ్‌పై టీమిండియా సాధించిన అద్భుత విజయం క్రికెట్ ప్రపంచంలో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ మెగా టోర్నీలో భారత జట్టు ప్రదర్శించిన తెగువ, సమష్టి కృషి చివరకు విజేతగా నిలిచేలా చేశాయి. ముఖ్యంగా ఫైనల్ వంటి హై ప్రెజర్ మ్యాచ్‌లో ఒత్తిడిని అధిగమించి న్యూజిలాండ్ వంటి పటిష్టమైన జట్టును చిత్తుగా ఓడించడం భారత క్రికెట్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన ఈ పోరు ముగిసిన అనంతరం భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన భావోద్వేగాలను పంచుకుంటూ జట్టు విజయం వెనుక ఉన్న అసలు రహస్యాలను వెల్లడించారు. ఈ చారిత్రాత్మక విజయంపై సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఈ గెలుపు తాలూకు ఆనందం వర్ణించడానికి మాటలు లేవని గుర్తు చేసుకున్నారు. 2024 ప్రపంచకప్ ముగిసిన తర్వాత బీసీసీఐ, జై షా, రోహిత్ శర్మ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని ఈరోజు కప్పును ముద్దాడటం ఒక ప్రత్యేకమైన అనుభూతినిస్తోందని ఆయన వివరించారు. ప్రపంచకప్ గెలవడం అంటే ఏమిటి, ఆ గెలుపు రుచి ఎలా ఉంటుందో కుర్రాళ్లకు వివరించానని, దానిని దృష్టిలో ఉంచుకొని ద్వైపాక్షిక సిరీస్‌ల నుంచి ఈ మెగా టోర్నీ వరకు ప్రతి ఆటగాడు బాధ్యతగా ఆడాడని కొనియాడారు. జట్టులోని ప్రతి ఒక్కరూ ఆ గెలుపు తాలూకు ఆకలిని అర్థం చేసుకొని ముందుకు సాగడం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. జట్టులోని కీలక ఆటగాళ్లైన సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, వరుణ్ చక్రవర్తిల సామర్థ్యంపై తనకు పూర్తి నమ్మకం ఉందని సూర్య తెలిపారు. వీరంతా మ్యాచ్ విన్నర్లని తనకు తెలుసని, సరైన సమయంలో సంజు రాణించడం, ప్రపంచ స్థాయి ఆటగాళ్లైన వరుణ్, అభిషేక్ తమ ముద్ర వేయడం అద్భుతమని అభినందించారు. అలాగే జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ వంటి సీనియర్ ఆటగాళ్లు చాలా కాలంగా జట్టులో ఉంటూ సహాయక సిబ్బందితో కలిసి ఒకరికొకరు మద్దతుగా నిలుస్తూ రావటం ఈ విజయానికి ప్రధాన కారణమని సూర్య పేర్కొన్నారు. ముఖ్యంగా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గురించి సూర్య ఆకాశానికి ఎత్తేశారు. బుమ్రా ఒక తరానికి ఒక్కడు మాత్రమే పుట్టే అరుదైన బౌలర్ అని, అతన్ని దేశపు నిధిగా భావించవచ్చని సూర్య కొనియాడారు. మైదానంలో ఏం చేయాలి, ఎప్పుడు ఎలా బౌలింగ్ చేయాలి అనే విషయంలో బుమ్రాకు స్పష్టమైన అవగాహన ఉంటుందని, ప్రస్తుతం ప్రపంచ క్రికెట్ వ్యాపారంలో అతనే అత్యుత్తమ ఆటగాడని ప్రశంసించారు. గత మ్యాచ్‌లో సంజూ శాంసన్ తన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును బుమ్రాకు ఇవ్వాలనుకోవడమే అతడి ప్రాధాన్యతను తెలియజేస్తుంది. భవిష్యత్తులో కూడా బుమ్రా ఇలాగే భారత్‌కు విజయాలను అందించాలని, ఇలాంటి ఆటగాళ్లు జట్టులో ఉంటే ఎన్ని ప్రపంచకప్పులైనా గెలవవచ్చని సూర్యకుమార్ యాదవ్ తన ప్రసంగాన్ని ముగించారు.

# హిస్టరీ క్రియేట్ చేసిన గంభీర్..

## టీమిండియా గెలుపు క్రెడిట్ ఆ ఇద్దరికేనంటూ సంచలన ప్రకటన



అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం రాత్రి టీమిండియా సృష్టించిన ప్రభంజనం ఇంకా కళ్ల ముందే కదలాడుతోంది. న్యూజిలాండ్‌ను చిత్తు చేసి 2026 టీ20 వరల్డ్ కప్ కిరీటాన్ని కైవసం చేసుకోవడం ద్వారా భారత్ సరికొత్త రికార్డులు నెలకొల్పింది. ఈ విజయంలో ఆటగాళ్ల కృషి ఎంత ఉందో, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాలు కూడా అంతే కీలకంగా నిలిచాయి. తన కోచింగ్‌లో భారత జట్టుకు రెండు ఐసీసీ టైటిళ్లు (2025 ఛాంపియన్స్ ట్రోఫీ, 2026 టీ20 వరల్డ్ కప్) అందించిన తొలి భారతీయ కోచ్‌గా గంభీర్ చరిత్ర సృష్టించాడు. అయితే, ఈ చారిత్రాత్మక గెలుపు తర్వాత గంభీర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు యావత్ క్రికెట్ ప్రపంచం మనసు గెలుచుకుంటున్నాయి. వరల్డ్ కప్ గెలిచిన ఆనందంలో గంభీర్ తన గొప్ప మనసును చాటుకున్నాడు. ఈ విశ్వవిజేత ట్రోఫీని తాను రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్?లకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించాడు. నిజానికి ప్రస్తుత గెలుపుకు కోచ్‌గా గంభీర్ బాధ్యత వహించినప్పటికీ, ఈ ఘనతలో వారిద్దరి పాత్ర కూడా ఎంతో ఉందని గంభీర్ కొనియాడాడు. తన విజయంలో తన కంటే ముందు పనిచేసిన వారిని, తెరవెనుక కష్టపడే వారిని స్మరించుకోవడం గంభీర్ సంస్కారానికి నిదర్శనమని అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. గౌతమ్ గంభీర్ ఇంతటి గొప్ప నిర్ణయం తీసుకోవడానికి బలమైన కారణాలు ఉన్నాయి. రాహుల్ ద్రవిడ్ గతంలో హెడ్ కోచ్‌గా ఉన్న సమయంలో భారత జట్టులో నింపిన ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణే ఈరోజు జట్టు ఇంత బలంగా తయారవడానికి పునాది అని గంభీర్ భావిస్తున్నాడు. ముఖ్యంగా 2023 వన్డే వరల్డ్ కప్ తర్వాత ఆటగాళ్ల మానసిక స్థితిని మార్చడంలో ద్రవిడ్ చేసిన కృషి వెలకట్టలేనిదని అన్నాడు. ఇక బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ప్రస్తుతం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) హెడ్‌గా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్ గురించి మాట్లాడుతూ.. ఆటగాళ్ల ఫిట్‌నెస్, నైపుణ్యాలను సానబట్టడంలో లక్ష్మణ్ టీమ్ భారత క్రికెట్‌కు వెన్నెముకగా నిలిచిందన్నారు. కోచ్‌గా గంభీర్ సక్సెస్ వెనుక ఈ ఇద్దరు దిగ్గజాల శ్రమ కూడా దాగి ఉందని అతను బహిరంగంగా ఒప్పుకోవడం విశేషం. "ఒక చెట్టుకు పండ్లు కాస్తున్నాయంటే దానికి నీరు పోసి పెంచిన వారిని మర్చిపోకూడదు" అన్న చందంగా గంభీర్ వ్యవహరించాడు. ద్రవిడ్ వేసిన పునాదిపై, లక్ష్మణ్ పర్యవేక్షణలో తయారైన ఆటగాళ్లతో తాను ఈ విజయాన్ని సాధించానని గంభీర్ వినమ్రంగా చెప్పడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇది కేవలం ఒక ట్రోఫీ గెలుపు మాత్రమే కాదు, భారత క్రికెట్ వ్యవస్థలోని సమన్వయానికి నిదర్శనమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com